ఈనాడు అమరావతి

బుధవారం 16 ఆగస్టు 2017 | 20 పేజీలు



మచిలీపట్నంలో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్థికశాఖమంత్రి యనమల రామకృష్ణుడు, ఉపసభాపతి బుద్ధప్రసాద్, మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి


సమతుల అభివృద్ధే ప్రభుత్వ ఆకాంక్ష

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి యనమల రామకృష్ణుడు

మచిలీపట్నం, న్యూస్‌టుడే: అసమానతలకు తావులేని సమ సమాజ స్థాపన ద్వారా స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికి చేరువ చేయాలన్నదే ప్రభుత్వ అభిమతమని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకలకు హాజరైన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగనిరతితో దాస్య శృంఖలాలను తెంచుకుని 71వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో వారి త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం **(మిగతా 19లో)**



అలరించిన మచిలీపట్నం కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



వివరాలు.. 20లో

విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన ప్రకృతి ఉత్పత్తుల ప్రదర్శనను ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు జ్యోతి ప్రకాశనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుష్పాలు, ఫలాలతో తయారు చేసిన వినాయకుడిని తిలకించారు.

చౌకగా.. నాణ్యంగా..

- జిల్లాకు 52,986 ఇళ్లు మంజూరు
- రూ.3లక్షల రాయితీ
- మూడు కేటగిరీలలో నిర్మాణం
- భూసేకరణ పూర్తి



ఈనాడు, అమరావతి

పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలకు నివాసగృహాల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. విజయవాడతో సహా కృష్ణా జిల్లాలోని 8 పురపాలక సంఘాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి అత్యధిక నివాస గృహాలు నిర్మాణం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఈగృహాలను నిర్మాణం చేయనున్నారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో స్థలాలను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పురపాలక సంఘాల్లో స్థలాల ఎంపిక పూర్తయింది. నిరుపేదల కోసం మూడు రకాలుగా గృహాలను నిర్మాణం చేయనున్నారు. జీప్లస్3 తరహాలో బహుళ అంతస్తుల భవనాలను రూపొందిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఈఏడాది అత్యధికంగా రాష్ట్రానికి 2.25 లక్షల గృహాలను మంజూరు చేయగా కృష్ణా జిల్లాకు 52,986 గృహాలను కేటాయించారు. గుంటూరు జిల్లాకు 32,577 గృహాలను మంజూరు చేశారు. రాజధాని ప్రాంత జిల్లాలకే కేటాయించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈఏడాది మార్చినాటికి 52,986 పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా విజయవాడ నగరపాలక సంస్థలో నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పట్టణ ప్రాంత **(మిగతా 19లో)**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉత్తమ సేవల పతకాలను అందుకుంటున్న సిందే రాజశేఖరరావు (అడిషనల్ ఎస్పీ, ఇంటిలిజెన్స్, విజయవాడ), దూదేకుల చిన హుసేన్ (అడిషన్ ఎస్పీ, సీఐడీ, గుంటూరు), గోపు రాజీవ్ కుమార్ (ఏసీపీ, విజయవాడ విమానాశ్రయం), నున్నబోది సత్యానందం (డీఎస్పీ, సీఐడీ, విజయవాడ), చింతాడ లక్ష్మీపతి (డీఎస్పీ, ఎటాచ్ టు డీజీపీ ఆఫీస్), వేలూరు గణేష్‌బాబు (చీఫ్ మార్షల్, అసెంబ్లీ), నట్టా రాజ సులోచన (మహిళా ఎస్సై, విజయవాడ), వత్రావ వెంకట నారాయణ (విశ్రాంత ఎస్సై, స్పెషల్ బ్రాంచ్, గుంటూరు అర్బన్) ఎడమ నుంచి కుడికి

తెనాలిలో పందుల వసతిగృహం

✧ రాష్ట్రంలోనే నమూనాగా ఉండేలా చర్యలు

✧ అనంతపురంలో హాస్టల్ అధ్యయనానికి వెళ్లనున్న అధికారులు

తెనాలి(కొత్తపేట),న్యూస్‌టుడే: తెనాలి పురపాలకసంఘంలో పందుల వసతి గృహం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. దీనికి ఇప్పటికే రూ.30 లక్షల నిధులు కూడా మంజూరయ్యాయి. ఈ పనుల ప్రారంభానికి ముందుగా ఇప్పటికే ఉన్న అనంతపురంలోని వసతిగృహం నిర్వహణ తీరుని అధ్యయనం చేయాలని తెనాలి ఇంజినీర్లు, ఎంహెచ్‌వోలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇక్కడ ఏర్పాటు కానున్న నిర్మాణం రాష్ట్రంలోనే ఒక నమూనాగా ఉండేలా ఏర్పాటు చేయాలనేది డీఎంఏ సంకల్పం. తెనాలి పురపాలక సంఘం నుంచి ఆరోగ్యాధికారి డాక్టర్.బి.వెంకటరమణ, ఇంజినీర్లు ఈనెల 18న అనంతపురం వెళుతున్నారు. వీరు అక్కడ హాస్టల్ విస్తీర్ణం, నిర్మాణం, దానికయ్యే ఖర్చు, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, దాణా, పెంపకం తదితర వివరాల్ని పరిశీలించాలి. వీటితోపాటు ఇంకా మెరుగైన వసతులు ఉండేలా హాస్టల్‌ని తెనాలిలో నిర్మించాల్సి ఉంటుంది. పందుల పెంపకందారులు వారి పందులను హాస్టల్‌లో ఉంచి పెంచుకోవాలి. వీరికి రుణ సదుపాయం తదితరాల కోసం మెప్మా తోడ్పాటు కూడా అందివ్వాలని నిర్ణయించారు. మున్సిపల్ పరిపాలన సంచాలకులు(డీఎంఏ) అడిగినప్పుడు పందుల హాస్టల్ ఏర్పాటుకు తెనాలితోపాటు, చీరాల పురపాలక సంఘం అధికారులు కూడా ముందుకు వచ్చారు. దీంతోవారు కూడా తెనాలి అధికారులతో కలిసి అనంతపురం వెళుతున్నారు. వీరి అధ్యయనంలో సేకరించిన సమాచారాన్ని డీఎంఏకు అందజేయనున్నారు. వీటిని పరిశీలించిన తర్వాత మరిన్ని సదుపాయాలు కలిగిన హాస్టల్ ఏర్పాటుకు ఆదేశాలు అందనున్నాయి. దీని ఏర్పాటు వల్ల తెనాలిలో పందులు ఎక్కడ పడితే అక్కడ సంచరించడానికి వీల్లేదు. పెంపకందారులు హాస్టల్ వద్ద పందుల క్రయవిక్రయాలు జరుపుకోవడానికి కూడా సదుపాయం కల్పించనున్నారు. తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పందుల పెంపకానికి శాశ్వత వసతి సదుపాయం కోసం కృషి చేశారు. దీనికి నిధులు ఇవ్వాల్సిన ఆవశ్యకతను ఉన్నత స్థాయిలోని అధికారులకు విశదీకరించారు. డీఎంఏ మార్గదర్శకాల ప్రకారం ఈనెల 18న అనంతపురంలోని పందుల హాస్టల్ అధ్యయనానికి వెళుతున్నామని తెనాలి పురపాలక సంఘ ఆరోగ్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటరమణ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ఆర్టీసీ బస్సులు కిటకిట



బస్సెక్కేందు పోటీ

బస్‌స్టేషన్: వరుస సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులు కిటకిటలాడాయి. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టేషన్‌లో మంగళవారం ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం సుమారు 150 ప్రత్యేక బస్సులను, 3 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సిటీ ట్రాఫిక్ మేనేజర్ కె. నాగేంద్రబాబు తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా అరైవల్, డిపాశ్చర్ బ్లాక్‌ల్లో అదనంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు బస్సుల సమాచారం అందజేశారు. ప్రయాణికులు బస్టేషన్ ఆవరణలో ప్రమాదాల బారిన పడకుండా ఆర్టీసీ పోలీస్ సిబ్బందితో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులు నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 70 ప్రత్యేక బస్సులను అన్ని రూట్లకు పంపినట్లు ఆయన వివరించారు.

సుబాబుల్ రైతు మెడపై జీవో కత్తి

మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన సుబాబుల్ రైతు పరిస్థితి తయారైంది. సుబాబుల్, జామాయిల్ కర్రను ప్రైవేటు ట్రేడర్లు కొనుగోలు చేసేందుకు వీలు కల్పిస్తూ ప్రభుత్వం జీవో 493 జారీ చేసింది. దీంతో రైతులపై పిడుగు పడినట్లయింది . ఇప్పటికే జీవో 143 వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు కొత్త జీవోతో మరిన్ని కష్టాలు ఎదుర్కోనున్నారు. ప్రస్తుతం కొనుగోలు చేసేందుకు పేపరు మిల్లులు ముందుకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రైవేటు ట్రేడర్ల కొనుగోలుకు అవకాశం

ఆందోళన చెందుతున్న రైతులు

కర్ర కొనుగోలు చేయక అవస్థలు

నందిగామ- న్యూస్‌టుడే

రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాల్లో సుబాబుల్ సాగవుతోంది. కృష్ణా జిల్లాలో 60 వేలు, గుంటూరు జిల్లాలో 15 వేలు, ప్రకాశం జిల్లాలో 1.50 లక్షలు, నెల్లూరు జిల్లాలో 80 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఏటా 30 లక్షల టన్నుల కర్ర దిగుబడి వస్తుంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కర్ర సక్రమంగా కొనుగోలు చేయట్లేదని, ప్రైవేటు ట్రేడర్లకు అవకాశం ఇస్తే ఎక్కువగా కొనుగోలు చేస్తారని అక్కడి రైతులు ఆయా జిల్లాల్లో కలెక్టర్లు నిర్వహించిన సమావేశాల్లో అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వీటిపై ఆయా జిల్లాల కలెక్టర్లు మార్కెటింగ్ శాఖ కమిషనర్‌కు పంపించిన నోట్ ప్రకారం ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. దీని ప్రకారం ప్రైవేటు ట్రేడర్లు నేరుగా రైతుల వద్ద కర్ర కొనుగోలు చేసి పేపరు కర్మాగారాలకు తరలించుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పటి వరకు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో పేపరు కర్మాగారాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నాయి. దీని వల్ల రైతులకు డబ్బు గ్యారంటీతో పాటు మద్దతు ధర అందుతోంది. ప్రైవేటు ట్రేడర్లు కొనుగోలు చేస్తే ఇష్టం వచ్చినట్లు ధర తగ్గించి కొనుగోలు చేస్తారు. గతంలో రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన జీవో 143ని అడ్డంపెట్టుకుని కర్మాగారాలు ఏ జిల్లాకు ఆ జిల్లాలో ధర నిర్ణయించుకుని కొనుగోలు చేసే అవకాశం కలిగింది.

కొనుగోళ్లు లేక రైతులు అవస్థలు

కృష్ణా జిల్లాలో సుబాబుల్ కర్ర కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం ఐటీసీ (భద్రాచలం) కర్మాగారం మాత్రమే ప్రతిరోజు నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల మార్కెట్ యార్డుల పరిధిలో 200 టన్నుల లోపు కొనుగోలు చేస్తోంది. రాజమండ్రిలోని ఆంధ్రా పేపరు మిల్లు(ఏపీపీఎం) గత 20 రోజులుగా కొనుగోళ్లు నిలిపివేసింది. బలార్ష కర్మాగారం రైతులకు బకాయి పడటంతో కొన్ని నెలలుగా కొనుగోలుకు మార్కెటింగ్ శాఖ అధికారులు అవకాశం ఇవ్వడం లేదు.



తెలంగాణకు తరలించి విక్రయం

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతులు తెలంగాణకు తీసుకెళ్లి కర్రను తక్కువ ధరకు కర్మాగారాలకు విక్రయించాల్సిన దుస్థితి నెలకొంది. టన్ను ధర రూ.4400 ఉండగా, తెలంగాణ తీసుకెళ్లి విక్రయిస్తే రైతుకు రూ.3100 దక్కుతోంది. నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల మార్కెట్ యార్డుల పరిధిలో ఖమ్మం జిల్లా ప్రాంతంలో ఉన్న పేపరు కర్మాగారాలు కర్ర కొనుగోలు చేస్తున్నాయి. ఇక్కడ తక్కువ ధరకు వస్తుండటంతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి. దీనివల్ల రైతులు దోపిడీకి గురవుతున్నారు. కృష్ణా జిల్లా పరిధిలో కర్ర విక్రయించినా రైతుకు రూ.3400 మాత్రమే చేతికి వస్తున్నాయి. కృష్ణ జిల్లాలో ఈ జీవో వర్తింపజేయవద్దని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులను కోరారు. రైతులకు దీని వల్ల నష్టం కలుగుతుందన్నారు.

కృష్ణా జిల్లాలో జీవో 493 వర్తింపచేయం

ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన జీవో 493 ప్రకారం ప్రైవేటు ట్రేడర్లు కొనుగోలు చేసేందుకు అవకాశం లేదు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో రైతుల అభిప్రాయాల మేరకు మాత్రమే ఈ జీవో జారీ చేశారు. కృష్ణా జిల్లాలో డంపింగ్ యార్డుల ద్వారా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో కర్మాగారాలు కొనుగోలు చేయాలి. దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయులు, మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకులు**

రసవత్తర 'సినిమా'

దర్శకుడు అసభ్యంగా ప్రవర్తించారంటూ యువతి ఫిర్యాదు

కొద్దిసేపటికే మాట మార్పు

పటమట, న్యూస్‌టుడే: సినిమా షూటింగ్ కోసం వెళ్తుండగా దర్శకుడు తనపై అసభ్యంగా ప్రవర్తించాడని.. ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మంగళవారం రాత్రి పటమట పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. దర్శకుడు, కథానాయకుడు తనను ఇబ్బందులు పెట్టారని మీడియాతో మొరపెట్టుకున్న కొద్దిసేపటికే.. అక్కడ సీను అంతా మారిపోయింది. యువతి కారును ప్రమాదానికి గురి చేసిన వ్యక్తి డబ్బులు ఇస్తానని ఇవ్వకపోవడంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చినట్లు పటమట సీఐ వెల్లడించారు. సినిమా సీనును తలపిస్తున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. సినిమాల్లో నటించే అవకాశం కల్పిస్తామని చెప్పి, మోసం చేశారని ఓ యువతి స్నేహితులు, సన్నిహితులు మంగళవారం రాత్రి మీడియాకు సమాచారం అందించారు. అనంతరం విజయవాడలోని పటమట పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులతో హైదరాబాద్‌కు చెందిన యువతి మాట్లాడుతూ దర్శకుడు చలపతి 'అప్పుడు-ఇప్పుడు' పేరుతో సినిమా తీస్తున్నారని, ఆ చిత్రానికి కథానాయికగా తనను, కథానాయకుడిగా సృజన్‌ను తీసుకొన్నారని పేర్కొంది. సినిమా షెడ్యూల్ త్వరలో ప్రారంభం కానుందని, సినిమా షూటింగ్ కోసమని ఈ నెల 13వ తేదీ రాత్రి దర్శకుడు తనను భీమవరం రావాలని చెప్పారన్నారు. ఆ రోజు రైలులో వెళ్లాల్సి ఉన్నా, దర్శకుడు, కథానాయకుడు ఒత్తిడి చేయడంతో తన కారులోనే హైదరాబాద్ నుంచి భీమవరానికి బయల్దేరారని తెలిపింది. విజయవాడ శివారు నిడమానూరు సమీపంలోకి వచ్చేసరికి దర్శకుడు తనపై అసభ్యంగా ప్రవర్తించాడని, అడిగినందుకు తనను కొట్టారని, కారు వెనుక సీటులో పడేశారని యువతి చెప్పింది. తాను కారులో నుంచి ఎక్కడ దూకేస్తానోనని, వేగంగా నడుపుతూ వారు ముందు వెళ్తున్న లారీని గుద్దేశారని, కళ్లు తెరిచి చూస్తే ఆసుపత్రిలో ఉన్నానని వివరించింది. తర్వాత డైరెక్టర్ చలపతి వచ్చి మన్నించమని అడిగాడని, లేకపోతే భవిష్యత్తు దెబ్బతింటుందని తనను బెదిరించాడని పేర్కొంది. తర్వాత చిత్ర నిర్మాత ఊరికి తీసుకువెళ్లి షూటింగ్ అయిన తరువాత కారు ఎలా ఎక్కి వచ్చావో, అలాగే జాగ్రత్తగా పంపిస్తామని చెప్పారని, తనను ఫోన్ కూడా మాట్లాడుకోనివ్వలేదని వాపోయింది. తర్వాత వారికి తెలియకుండా తన స్నేహితులకు ఫోన్ చేస్తే, వారు ఉదయాన్నే వచ్చారని, వారి సహకారంతో తాను అక్కడి నుంచి వచ్చేశానని వెల్లడించింది. తనపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై శిక్ష పడాలని కోరుకుంటున్నాని చెప్పింది. దీనిపై రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినట్లు వివరించింది. కొద్ది సేపటికి పటమట సీఐ దామోదర్ అక్కడికి చేరుకున్నారు. తొలుత యువతితో, తరువాత దర్శకుడు చలపతిని పిలిచి మాట్లాడారు. కొద్దిసేపటి తర్వాత యువతి స్నేహితులు వచ్చి ఫిర్యాదును ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. దీనిపై సీఐ దామోదర్‌ను సంప్రదించగా హైదరాబాద్ నుంచి సినిమా వాళ్లు భీమవరం సినిమాకు షూటింగ్‌కు వెళ్తున్నారని, వీరు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న లారీని ఢీ కొందని తెలిపారు. తన కారు దెబ్బతినడంతో దానికి సంబంధించి డబ్బులు కడతామని చెప్పిన దర్శకుడు ఇవ్వడం లేదంటూ బాధితురాలు ఫిర్యాదు చేశారని, దానిపై 279 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం చలపతి పోలీసుల అదుపులోనే ఉన్నాడు.



ఫిర్యాదు చేస్తున్న యువతి

అమరేశ్వరుడి సేవలో ఒడిశా మాజీ ముఖ్యమంత్రి



పోలీసుల భద్రత మధ్య అమరేశ్వరాలయాన్ని దర్శించుకొని వస్తున్న గిరిధర్ గమాంగ్

అమరావతి, న్యూస్‌టుడే: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ మంగళవారం అమరావతి అమరేశ్వరాలయాన్ని దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు ఆయనను సాదరంగా స్వామిచెంతకు ఆహ్వానించి అమరేశ్వరుడికి అభిషేకార్చన, అమ్మవారు బాలచాముండికామాతకు కుంకుమార్చనను నిర్వహింపజేశారు. తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి ఆశీర్వదించారు. అమరావతి ఎస్సై రహంతుల్లా, ఏఎస్సై రామారావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తించారు.

డీజీపీ కార్యాలయ ప్రారంభోత్సవానికి భద్రత కట్టుదిట్టం

తాడేపల్లి, న్యూస్‌టుడే మంగళగిరి వద్ద నూతనంగా నిర్మించిన డీజీపీ కార్యాలయ భవనాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 16వ తేదీన ప్రారంభిస్తున్న నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. అమరావతి కరకట్ట మార్గంలోని ముఖ్యమంత్రి నివాసం నుంచి మంగళగిరి బైపాస్ రోడ్డులోని డీజీపీ కార్యలయం వరకు భద్రత కట్టుదిట్టం చేశారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీల పర్యవేక్షణలో ఏడుగురు డీఎస్పీలు, 36 మంది సీఐలతోపాటు దాదాపు 280 మంది పోలీసులు పనిచేస్తారు.

రద్దయిన పాత రూ.500 నోట్ల పంపిణీ

పెదనందిపాడు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఒక దాత రద్దయిన పాత రూ.500 నోట్లు పంపిణీ చేశారు. చదువులో ప్రతిభ చూపిన ఎనిమిది మంది విద్యార్థులకు నగదు బహుమతిగా ఆ నోట్లను కవర్లలో పెట్టి అందజేశారు. ఇంటికెళ్లిన విద్యార్థులు కవర్లు తెరచి చూసి, రద్దయిన పాత రూ.500 నోట్లు ఉండటంతో ఆవేదన చెందారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ వేషధారణలో వేడుకల్లో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ సీహెచ్ శ్రీధర్

ధరల మాయాజాలం..

అందినకాడికి దండుకుంటున్న వైనం



బ్లీచింగ్, సున్నాన్ని కలుపుతున్న కార్మికులు

న్యూస్‌టుడే, పొన్నూరు

మన ఇంట్లోకి ఏదైనా వస్తువు కొనుగోలు చేయాలంటే రెండు దుకాణాలు తిరిగి..నాలుగు చోట్ల ధరపై ఆరా తీసి ఎక్కడ తక్కువ ఉంటుందో తెలుసుకొని మరి నాణ్యమైన వస్తువును కొనుగోలు చేస్తాం. మన సొమ్ము కాదు కదా.. ప్రజల సొమ్మే కదా..అనే భావనతో అధికారులు ఒక్కో మున్సిపాలిటీల్లో బ్లీచింగ్, సున్నం కొనుగోళ్లకు ఒక్కో ధర చెల్లిస్తున్నారు. ఈ వ్యవహారంలో అధికారులు నిబంధనలను ఉల్లంఘించి మరి, నేతలు చెప్పిన వ్యక్తులకు టెండర్లు అప్పగిస్తున్నారు. ఎంత కొనుగోలు చేసింది.. ఎంత నిల్వ ఉన్నది అనే లెక్కలు గాడి తప్పుతున్నాయి. ఇదే అదునుగా చూసి స్థానిక అధికారులు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు.

మూడు నెలలకోసారి కొనుగోలు

గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పురపాలక సంఘాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్లీచింగ్, సున్నం కొనుగోలు చేస్తున్నారు. లక్షలోపు టెండర్లు పిలుస్తున్నారు. లక్ష దాటితే ఈ ప్రొక్యూర్‌మెంట్ విధానం ఆన్‌లైన్‌లో టెండర్లు పిలవాల్సి ఉంటుంది. కానీ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో కాకుండా ప్రజారోగ్యశాఖ అధికారుల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ చేపడుతున్న పరిస్థితి ఉంది. ధర నిర్ణయంలో ప్రజారోగ్యశాఖ అధికారే కీలకపాత్ర పోషిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు.

మున్సిపాలిటీల్లో బ్లీచింగ్ కొనుగోళ్ల తంతు

ఆ ఒక్కటి అడక్కు..

మురుగు కాలువలను శుభ్రం చేయటం, చెత్తను తొలగించాక ఆయా ప్రదేశాల్లో బ్యాక్టీరియా ఉండి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. బ్యాక్టీరియాను నివారించేందుకు బ్లీచింగ్, సున్నం కలిపి పిచికారి చేయాల్సి ఉంది. బ్లీచింగ్‌లో 33 శాతం మేర క్లోరిన్ ఉన్న రకాన్నే కొనుగోలు చేయాలి. ప్రస్తుతం జిల్లాలోని మున్సిపాలిటీలకు బ్లీచింగ్ సరఫరా చేస్తున్న కంపెనీల్లో ఒక కంపెనీ మినహా మిగతావి 33 శాతం కంటే తక్కువ క్లోరిన్ శాతం ఉన్న సరకు సరఫరా చేస్తున్నాయి. కొన్నిచోట్ల కాలువలు, చెత్తకుప్పలు శుభ్రం చేశాక అసలు బ్లీచింగ్ పిచికారి జరగటం లేదు. రికార్డుల్లో మాత్రం పిచికారి చేసినట్లు నమోదు చేస్తున్నారు.

కొన్నదెంత.. దాచింది ఎంత..?

బ్లీచింగ్, సున్నం కొనుగోళ్లలో యథేచ్ఛగా అవినీతి జరుగుతోంది. రెండేసి పురపాలక సంఘాలకు కలిపి ఒక లారీలో 10 టన్నుల బ్లీచింగ్‌ను తీసుకొస్తాయి. అయిదేసి టన్నుల చొప్పున దించుకుంటారు. కానీ రికార్డులో మాత్రం పది టన్నులు కొనుగోలు చేసినట్లు లెక్కలు చూపి లొసుగులకు ముసుగులు వేస్తున్నారు. కొనేది ఎంత.. దాచింది ఎంత అనే దానిపై పర్యవేక్షణ ఉండకపోవటం వీరికి కలిసి వస్తోంది. బ్లీచింగ్, సున్నం కొనుగోళ్ల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

ధర నిర్ణయం.. ఇష్టారాజ్యం: పురపాలక సంఘం అధికారులు బ్లీచింగ్ సున్నం కొనుగోలు ధరల పట్టికను పరిశీలిస్తే అధికారుల అక్రమాలేమిటో ఆ పట్టికలో గణాంకాలే చెబుతున్నాయి. ఇదే బ్లీచింగ్‌ను గుంటూరు జిల్లాలో పంచాయతీలకు ఆయా కంపెనీలు రూ.19, సున్నం రూ.2కు అందిస్తున్నాయని పంచాయతీ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో ఏ మూల ఉన్న పంచాయతీకి అయినా సరే అదే ధరకు సరఫరా చేయాల్సి ఉంది. జిల్లా పరిపాలన అధికారి సమక్షంలోనే ధరను నిర్ణయించారు. అదే బ్లీచింగ్‌ను పురపాలక సంఘం అధికారులు ఎవ్వరికి ఇష్టం వచ్చినట్లు వారు ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకే నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమాలకు కళ్లెం వేయాలంటే పంచాయతీలకు సరఫరా చేసే విధంగా పురపాలక సంఘాలకు కూడా ఒకే ధరను నిర్ణయించే విధంగా ప్రభుత్వమే తగు చర్యలు తీసుకుంటే గానీ ప్రజాసొమ్ము దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట వేయొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



నిడుబ్రోలులో సున్నం చల్లుతున్న కార్మికుడు

సున్నం ఉండటంతో అలా చేస్తున్నాం



ఏ పురపాలకసంఘమైన టెండర్లు ఆహ్వానించే బ్లీచింగ్, సున్నం కొనుగోలు చేస్తుంది. ఎవరు తక్కువ ధరకు టెండర్ వేస్తే వారికే బ్లీచింగ్, సున్నం కొనుగోలు అప్పగిస్తున్నారు. ఇంజినీరింగ్‌శాఖ అధికారులే బ్లీచింగ్ టెండర్ పిలవాల్సి ఉంది. సున్నం కూడా ఉండటం వల్ల ప్రజారోగ్యశాఖ అధికారులు పిలుస్తున్నారు. **- గొట్టిపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఆర్‌డీ గుంటూరు.**

పురపాలక సంఘం	బ్లీచింగ్ (కేజీ)	సున్నం (కేజీ)	ఏడాదికి ఖర్చు (సుమారు)
పొన్నూరు	రూ.36	రూ.3.80పై	రూ.3.50లక్షలు
సత్తెనపల్లి	రూ.30	రూ.2.50పై	రూ.2లక్షలు
మంగళగిరి	రూ.25	రూ.2	రూ.3లక్షలు
తాడేపల్లి	రూ.25	రూ.2	రూ.3లక్షలు
తెనాలి	రూ.22	రూ.3	రూ.4లక్షలు
గుడివాడ	రూ.30	రూ.3	రూ.15లక్షలు
ఉయ్యూరు	రూ.33.50పై	రూ.3	రూ.2లక్షలు
జగ్గయ్యపేట	రూ.24	రూ.3.50పై	రూ.2.50లక్షలు
నూజివీడు	రూ.26	రూ.3	రూ.7లక్షలు

డీఆర్‌ఎం కప్ విజేత ఇంజినీరింగ్ జట్టు





ఫైనల్‌లో తలపడుతున్న ఇంజినీరింగ్, మెకానికల్ జట్లు, డీఆర్‌ఎం ధనుంజయులు నుంచి షీల్డును అందుకుంటున్న ఇంజినీరింగ్ జట్టు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: డీఆర్‌ఎం ట్రోఫీని ఇంజినీరింగ్ జట్టు కైవసం చేసుకుంది. ద.మ.రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయిదు రోజుల పాటు రైల్వే మినీ స్టేడియంలో నిర్వహించిన 12వ డీఆర్‌ఎం కప్ వాలీబాల్ టోర్నీ మంగళవారం ముగిసింది. హోరా హోరీగా సాగిన తుదిపోరులో ఇంజినీరింగ్ జట్టు 19-25, 25-21, 15-12తో మెకానికల్ జట్టుపై విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ముగింపు సభకు డీఆర్‌ఎం ఆర్.ధనుంజయులు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఏడీఆర్‌ఎం కె.వేణుగోపాలరావు, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ (ఆర్‌పీఎఫ్) ఎస్ఆర్ గాంధీ, వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జున రావు పాల్గొన్నారు.

గోదాముల నిర్మాణానికి ప్రత్యేక ప్రణాళిక

కానూరు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి నాబార్డుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ దిశగా పూర్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కృషి చేస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ సీఎల్‌వీఎస్ ఆర్‌కే ప్రసాదు అన్నారు. మంగళవారం కానూరులో తమ కార్యాయంలో నిర్వహించిన స్వాంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దాదాపుగా 70 వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈఏడాదిలోగా మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికి కార్పొరేషన్‌కు సొంతంగా 6 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉన్నాయన్నారు. ఇప్పటికి 7.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇన్వెస్టర్ గోదాములు ఉన్నాయని.. మరో 2.5 మెట్రిక్ టన్నుల గోదాములను తీసుకుని మొత్తంగా 10 లక్షల ఇన్వెస్టర్ గోదాములు లీజుకు తీసుకుంటామన్నారు. మొత్తం 20 లక్షలు మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఎండీ కేవీ రమణ, జనరల్ మేనేజర్లు పాండురంగారెడ్డి, రఘురామిరెడ్డి, సాంబశివరావు, విజయభాస్కర్, ఎంఎ రషీద్, ఏపీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి పతకాన్ని స్వీకరిస్తున్న రైల్వే అదనపు డీజీపీ కేఆర్ఎం కిషోర్‌కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ పి.హరికుమార్, ఏసీబీ డిప్యూటీ డైరెక్టర్ కె.జగన్నాథరెడ్డి, ఏసీబీ డీఎస్పీ రమాదేవి, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్

అంతర్వలయంపై

ఆర్వోబీ



అగతవరప్పాడు వద్ద ఆర్వోబీ ప్రతిపాదిత ప్రదేశమిదే

ఈనాడు–గుంటూరు

- మూడోదశ నిర్మాణ పనులతో ఆటోనగర్‌కు అనుసంధానం
- త్వరలో పనులు చేపట్టాలనే యోచనలో సీఆర్‌డీఏ
- పనులు పూర్తయితే రద్దీగా మారనున్న రహదారి

గుంటూరు నగర శివారులో మహాత్మా గాంధీ అంతర్వలయ రహదారి (ఇన్నర్ రింగ్ రోడ్డు)లో రోడ్డు కమ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి గుంటూరు నగరపాలక సంస్థ సన్నాహాలు చేస్తోంది. మూడో దశ రోడ్డు పనులు చేపడితే ఈ రహదారి అత్యంత రద్దీగా మారుతుంది. ప్రస్తుతం అగతవరప్పాడు వద్ద అతిపెద్ద రైల్వే గేటు ఉంది. నిత్యం ఇక్కడ గేటు పడితే వాహనాలు బారులు తీరుతాయి. ఈ గేటు వద్ద ఆర్వోబీ నిర్మిస్తే తప్ప వాహనాలు సకాలంలో ఆయాప్రాంతాలకు చేరుకోవు. ఆర్వోబీ లేకుండా ఈ గేటు వద్ద వాహణాలు ప్రయాణించటం అసాధ్యం. గుంటూరు నుంచి విజయవాడకు వెళ్లే ప్రధాన రైల్వేమార్గం కావటంతో నిత్యం ఈ గేటుమీదగా పెద్దఎత్తున రైళ్లు క్రాసవుతాయి. ప్రతిసారి రైల్వేగేటు పడినప్పుడు వాహనాలు నిలబడితే ఇక్కడ కిలోమీటర్ల కొద్ది క్యూ ఉంటాయి. అదే ఆర్వోబీ నిర్మిస్తే పై నుంచి వాహనాలు వెళ్లిపోతాయి. కింది నుంచి రైళ్ల రాకపోకలు ఆటంకం లేకుండా సాగుతాయి. మరోవైపు సీఆర్‌డీఏ మూడో దశ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఈ రహదారిని పేరేచర్ల జంక్షన్‌కు కలపాలని గట్టి పట్టుదలతో ఉంది. ప్రస్తుతం స్వర్ణభారతి నగర్ నుంచి మూడో దశ అంతరవలయ రహదారి పనులు చేపట్టాల్సి ఉంది. మొత్తం 4.5 కిలోమీటర్ల పరిధిలో ఈ నిర్మాణం జరగాలి. ఇది పూర్తయితే ఇకమీదట పేరేచర్ల జంక్షన్ నుంచి ప్రతి వాహనం గుంటూరు నగరంలోకి రాకుండానే విజయవాడ తదితర ప్రాంతాలకు చేరుకుంటాయి. ప్రస్తుతం మూడో దశ ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు అందుబాటులోకి రాకపోవటంవల్లే సత్తెనపల్లి, నరసరావుపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు విజయవాడ వైపు వెళ్లాల్సి ఉంటే అవి ప్రస్తుతం గుంటూరు నగరంలోకి వచ్చి గుంటూరు-విజయవాడ రహదారికి చేరుకుంటున్నాయి. దీనివల్ల నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. మూడో దశ నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టేలా సీఆర్‌డీఏ, నగరపాలకల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. దీని నిర్మాణానికి అవసరమైన నిధుల లభ్యత కూడా సీఆర్‌డీఏ వద్ద ఉన్నాయి. ఇప్పటికే నిర్మాణ సర్వే పూర్తయ్యింది. ప్రతిపాదిత నిర్మాణ ప్రాంతంలో కొంతమేరకు ఆక్రమణలు ఉన్నాయి. ఈ ఆక్రమణలను కూడా ఇప్పటికే నగరపాలక యంత్రాంగం గుర్తించింది. అక్కడ ఎన్ని ఆక్రమణలు ఉన్నారయో జాబితా సిద్ధం చేశారు. కొంత ప్రైవేటు భూములను సేకరించి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. ఈ మేరకు ప్రైవేటు భూములు కలిగిన రైతులతో కూడా అధికారులు సంప్రదింపులు చేసి వారిని నిర్మాణానికి అంగీకరించేలా ఒప్పించారు. ఏ క్షణాన అయినా ఈ రహదారి కార్యరూపం దాల్చవచ్చని నగరపాలకవర్గాలు అంటున్నాయి. ఒక్కసారిగా ఈ రహదారిని అందుబాటులోకి తెస్తే అప్పటికప్పుడు బ్రిడ్జి ప్రతిపాదనలు కష్టమని ఇప్పటి నుంచే దాని నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని నగరపాలక వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. త్వరలోనే సీఆర్‌డీఏ అధికారులతో కలిసి అగతవరప్పాడు రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కూడా ఉన్నతాదికారులు పరిశీలించాలని భావిస్తున్నారు. ఇక్కడ ఆర్వోబీ అనేది లేకపోతే ప్రతిసారి రైల్వే గేటు పడినప్పుడు వందల సంఖ్యలో వాహనాలు బారులు తీరి అన్ని విధాలుగా అసౌకర్యం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించటానిఆకి ఆర్వోబీ ప్రతిపాదన ఉందని దీనిపై ప్రస్తుతం నగరపాలక స్థాయిలో ఎక్కడ చేపట్టాలి? దీనికి ఎంత స్థలం అవసరం? ప్రభుత్వ భూమి ఎంత ఉంది? రైల్వే వాళ్ల సహకారంతో దీన్ని నిర్మించటానికి ఎలాముందుకెళ్లాలి అనే దానిపై రైల్వే, సీఆర్‌డీఏ, నగరపాలక, జిల్లా పాలనాధికారి సమక్షంలో ఒక ఉన్నత స్థాయి సమావేశం నిర్వహణకు సమాలోచనలు జరుగుతున్నాయని నగరపాలక అధికారి ఒకరు తెలిపారు.

గ్రామీణ గృహ నిర్మాణ పనులు వేగవంతం

18న గ్రామ సమాఖ్యలతో సమావేశం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామీణ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈవిషయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి లక్ష్యాలను సాధించాలని కలెక్టరు బి.లక్ష్మీకాంతం సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయం నుంచి మంగళవారం అధికారులతో నిర్వహించిన దూరవాణి సదస్సులో కలెక్టరు మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాల సభ్యులలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.లక్ష అదనంగా బ్యాంకు రుణం మంజూరు చేసే విధంగా డీఆర్డీఏ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఈనెల 18 వ తేదీ శుక్రవారం గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. మండలాల ప్రత్యేకాధికారులు ప్రతి గురువారం గ్రామాలు సందర్శించే తరుణంలో గృహ నిర్మాణాలపై సమీక్షించాలన్నారు. ఉపాధి హామీ కూలీలు తాము చేస్తున్న పనులకు సరాసరిన రూ.150లు పొందే విధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో 12 వేల పంటకుంటలకు గాను, 7,200 పంట కుంటలు తవ్వడం జరిగిందన్నారు. మిగతా వాటిని తవ్వించి లక్ష్య సాధించాలన్నారు.



దూరవాణి సదస్సు నిర్వహిస్తున్న కలెక్టరు లక్ష్మీకాంతం

ఏలూరులో సోనోవిజన్ షోరూం ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు అమీనాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనోవిజన్ రెండో షోరూంను మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామ లక్ష్మి, ఎమ్మెల్యే బడేటిబుజ్జిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సోనోవిజన్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 34 షోరూంలను నిర్వహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందిస్తుందన్నారు. ఏలూరు, నరసాపురం ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జిలు మాట్లాడుతూ వినియోగదారులకు నిబద్ధతతో సేవలు అందిస్తున్న సోనోవిజన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు భాస్కర్ మూర్తి, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రాంజీ, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ ఎంఆర్ పెదబాబు, ఏలూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ కురెళ్ల రాంప్రసాద్, న్యాయవాది బి.వి.కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కొనుగోలుదారులకు సంబంధించిన లక్కీడ్రాను మంత్రి తీశారు. దీనిలో మొదటి బహుమతిగా మారుతీ ఆల్టో కారును వి.నాగబాబు (పెదపాడు మండలం బూరాయిగూడెం), రెండో బహుమతిగా ఎల్ఈడీ టీవీని కె.పి.మోహన్ (ఏలూరు మండలం శనివారపుపేట), మూడో బహుమతిగా రిఫ్రిజేటర్‌ను ఎ.ప్రమోద్ (ఏలూరు విద్యానగర్), నాలుగో బహుమతిగా వాషింగ్ మెషిన్‌ను బి. డేవిడ్‌రాజు (దెందులూరు మండలం, పోతునూరు)లు గెలుచుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.



నూతన షోరూంను సందర్శించిన మంత్రి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటి బుజ్జి తదితరులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 74, రిటైల్ ధర - 88, చికెన్ విత్ స్కిన్ -123 చికెన్ స్కిన్‌లెస్ - 145

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 79, 86, 96, చికెన్ విత్ స్కిన్- 154, చికెన్ స్కిన్‌లెస్- 164

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.57 పైII. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కల్కిసేవాసమతి సభ్యులు

బెంజిసర్కిల్(విజయవాడ సిటీ) న్యూస్‌టుడే : ప్రేమ పర్వదినం సందర్భంగా 'దేశ సంపద-మన బాధ్యత ' అనే నినాదంతో మంగళవారం కల్కి సేవా సమితి ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద ప్రదర్శన నిర్వహించారు. పర్యావరణను పరిరక్షించాలని, మొక్కలు నాటాలని, ప్రభుత్వ ఆస్తులైన కార్యాలయాలు, బస్‌లను కాపాడాలి అంటూ ప్లకార్డులు పట్టుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులతో కలిసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



బెంజిసర్కిల్ వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న కల్కి సేవా సమితి సభ్యులు



గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జడ్పీటీసీ మరీదు లక్ష్మీదుర్గ.



జంక్షన్ లయన్స్‌క్లబ్‌లో జెండా వందనం

గన్నవరం

పలు వేషధారణల్లో చిన్నారులు



ప్రసాదంపాడు(విజయవాడ గ్రామీణం): ప్రసాదంపాడులోని వివేకానంద కాన్సెప్ట్ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ బొప్పన హరికృష్ణ, కరస్పాండెంట్ సునీత, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

మదినిండుగా జెండా పండుగ

వాడవాడలా ఎగిరిన త్రివర్ణపతాకం



గన్నవరం విమానాశ్రయంలో భద్రతాధికారుల నుంచి పోలీసు వందనం స్వీకరిస్తున్న విమానాశ్రయ డైరెక్టర్ మధుసూదనరావు

గన్నవరం, హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడలా జాతీయజండా రెపరెపలాడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల వారు ఉత్సాహంతో మువ్వన్నెల జండాను ఎగురవేసి పతాకవందనం చేశారు. ★ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ మంగళవారం ఉదయం తన కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. పార్టీనాయకులు పడమట సురేష్, మన్నె సుందరరావు, అరవపల్లి బోస్, పొట్లూరి బసవరావు, నాని, మాలతి, సులోచన తదితరులు పాల్గొన్నారు. ★ గన్నవరం గ్రేడ్-1 గ్రంథాలయంలో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవాలలో ఎంపీపీ పట్రా కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధికమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామారావు పతాకావిష్కరణ చేశారు. ఎంపీటీసీ రంగారావు, అధికారులు పాల్గొన్నారు. ★ సిద్ధార్థ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన ఉత్సవాల్లో కళాశాల కన్వీనర్ వీరపనేని శశికళ, ప్రిన్సిపాల్ డా. ఐవీ మమత, జబమలై మేరీ, విజయతులసి తదితరులు పాల్గొన్నారు. ★ గన్నవరం మండల భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షులు నెరుసు వెంకట శ్రీనివాసరావు, జిల్లా మహిళామోర్చా ప్రధానకార్యదర్శి కానూరి మాధవి, వడ్లమూడి రాజు, తంగిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ★ నియోజకవర్గ వైకాపా బాధ్యుడు డా. దుట్టా రామచంద్రరావు ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. బాపులపాడు జడ్పీటీసీ కైలే జ్ఞానమణి, ఎంపీటీసీలు వెంకటేశ్వరరావు, ప్రమీలారాణి, కమలకుమారి, గాంధీ తదితరులు పాల్గొన్నారు. ★ గన్నవరం మండల అధ్యక్షురాలు తులిమిల్లి ఝాన్సీలక్ష్మి ఆధ్వర్యంలో గన్నవరం వైకాపా కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. కూరాటి అరుణ కుమారి, వేమూరి రవి, వేల్పూరి వెంకటేశ్వరరావు, పడమట రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ★ గన్నవరం పోలీసు స్టేషనులో సీఐ శ్రీధర్, ఎక్సైజు పోలీసు స్టేషనులో ఎక్సైజు సీఐ పాండురంగారావు, జంక్షన్ పోలీసు స్టేషన్లో ఎస్సై పిల్లి విజయకుమార్‌లు జాతీయజెండాలను ఎగురవేశారు. ★ చినఅవుటపల్లి పుణ్యఛారిటీస్ వృద్ధాశ్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక వృద్ధుడు జాలాది వెంకటేశ్వరరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆశ్రమ నిర్వాహకుడు విజయభూషణ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ★ మండల కేంద్రమైన బాపులపాడులో సర్పంచి కాకాని అరుణ మూడురంగుల జెండాను ఆవిష్కరించారు. గన్నవరం మండలంలోని అన్ని పంచాయతీలు, విద్యాసంస్థల్లో వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో దేశనాయకుల వేషాలంకరణ వేయించడం, దేశభక్తి గీతాలాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ★ ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో గన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి, జువ్వనపూడి తాతారావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



నున్న పంచాయతీ కార్యాలయం వద్ద కొబ్బరి కాయ కొడుతున్న సర్పంచి విజయకుమార్. వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు.

– న్యూస్‌టుడే, నున్న(విజయవాడ గ్రామీణ)



జెండావందనం చేస్తున్న రామారావు, త్రివిక్రమ్ తదితరులు

ప్రసాదంపాడు(విజయవాడ గ్రామీణం) : ప్రసాదంపాడు టయోటీ షోరూమ్ సెంటర్‌లో మంగళవారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. భాజపా మండల అధ్యక్షులు కొర్రప్రోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు వీ. రామారావు జెండావందనం చేశారు. కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న కాలూరు రవీంద్ర త్రివిక్రమ్, మున్నలూరు మోహనరావు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భాజపా నియోజకవర్గ అధ్యక్షుడు జయరాజు, గ్రామ అధ్యక్షుడు గౌరీ శంకర వర్మ, మజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.



జంక్షన్ పోలీసు స్టేషన్లో జెండా వందనం



గన్నవరం ఎక్సైజ్ శాఖ పోలీసుల పతాకవందనం





బాపులపాడు పంచాయతీ కార్యాలయంలో పతాకవందనం చేస్తున్న సర్పంచి తదితరులు



జంక్షన్ చైతన్యపాఠశాలలో జాతీయనాయకుల వేషధారణలో చిన్నారులు

వెల్లువెత్తిన స్వాతంత్ర్య స్ఫూర్తి

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. రంగన్నగూడెం, సింగన్నగూడెంలో సర్పంచి నత్తా ప్రసన్నరావు, పాలసంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు చోట్ల జెండా ఎగురవేశారు. రాష్ట్ర జలవనరులశాఖ అపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల గోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ తుమ్మల కోమలి, ఎంపీడీవో కేశవరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోపాలకృష్ణ జెండా ఎగురవేశారు. వీరవల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచి నందమూరి కృష్ణప్రసాద్, జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కైలేజ్ఞానమణి, సహకార సంఘంలో సంఘ అధ్యక్షుడు లంక సురేంద్రబెనర్జీలు జెండా ఆవిష్కరించారు. ఎ. సీతారాంపురం, కె. సీతారాంపురం, కానుమోలు, రేమల్లె పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు శ్రీనివాసరావు, భాగ్యం, థెరిస్సా, శేఖర్ వేడుకల్లో పాల్గొన్నారు. వేలేరులో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సర్పంచి బాణావతుల కుమారి, ఉపసర్పంచి భవానీశంకర్, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేములపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తిప్పనగుంటలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి కలపాల భీమయ్య, సహకార సంఘం వద్ద అధ్యక్షుడు మాదాల శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాసరావులు జెండా ఎగురవేశారు. బిళ్లనపల్లిలో యువత నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై పిల్లి విజయ్‌కుమార్ జెండా ఎగురవేశారు. ఇంకా వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీల సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జడ్పీటీసీ కైలే జ్ఞానమణి రామన్నగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల మినహా మండలంలోని అన్ని జడ్పీ పాఠశాలల్లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శేరీనరసన్నపాలెంలోనూ జెండా ఎగురవేశారు.



బిళ్లనపల్లిలో ఎస్సై విజయ్‌కుమార్



రంగన్నగూడెంలో జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న ప్రజాప్రతినిధులు



రేమల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల ప్రదర్శన



ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ. రెవెన్యూ ఉద్యోగులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు



మండల పరిషత్తు కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి ఎంపీపీ ఇందిర పూలమాలలు వేశారు. ఎంపీడీవో శివప్రసాద్, ఈవోపీఆర్డీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అన్ని పంచాయతీల్లోనూ వేడుకలు నిర్వహించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఉంగుటూరు

గన్నవరం

నేడు తెదేపా మండల సమావేశం

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రమైన ఉంగుటూరులో బుధవారం తెదేపా మండల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండే రవిబాబు తెలిపారు. మధ్యాహ్నం నిర్వహించే ఈ సమావేశానికి అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు హాజరు కావాలని తెలిపారు. పార్టీ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యలపై చర్చ ఉంటుందన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గన్నవరానికి చెందిన ఇద్దరు అధికారులు, హనుమాన్‌జంక్షన్‌కు చెందిన న్యాయవాది రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. విధినిర్వహణలో ప్రతిభ, అంకితభావంతో కృషిచేసి ఉత్తమ పౌరసేవలందించినందుకు గన్నవరం ఈవోపీఆర్డీ జాన్సన్, గన్నవరం ఇన్‌ఛార్జి సీఐ శ్రీధర్ ప్రభుత్వ ప్రశంసాపత్రాలందుకున్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కె.రవీంద్ర చేతుల మీదుగా జాన్సన్ ప్రశంసాపత్రాన్ని స్వీకరించగా, విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో నగర పోలీసు కమీషనర్ గౌతం సవాంగ్ చేతుల మీదుగా శ్రీధర్ ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు.



సీపీ గౌతమ్ సవాంగ్ నుంచి ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్నగన్నవరం ఇన్‌ఛార్జి సీఐ శ్రీధర్

★ విజయవాడ కాల్‌మనీ కేసులో బాధితులకు అండదండలుగా నిలిచినందుకు న్యాయవాది అరిగెల శివరామప్రసాద్ (రాజా)కు నగర పోలీసు కమీషనర్ గౌతం సవాంగ్ ఉత్తమ పౌరునిగా ప్రశంసాపత్రాన్ని అందించారు. బాపులపాడు మండలం కానుమోలు స్వగ్రామంగా గల రాజా విజయవాడలో న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. మంగళవారం ఉదయం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు.



ఉత్తమ పౌరునిగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అరిగెల రాజా



మంత్రి, కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న గన్నవరం ఈవోపీఆర్డీ జాన్సన్

విస్తృతంగా సేవా కార్యక్రమాలు

అల్లాపురం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గన్నవరం మండలం అల్లాపురం గ్రామసర్పంచి అనగాని రవి అక్కడి ప్రాథమిక పాఠశాలలోని 80మంది విద్యార్థులకు బూట్లు, రెండు జతల సాక్సులు, టై, బెల్టులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని, ఎంఈవో మార్గరెట్ తదితరులు పాల్గొన్నారు.

★ కొత్తపల్లికి చెందిన బొబ్బారామమోహనరావు, పార్వతి దంపతులు హనుమాన్‌జంక్షన్‌లోని ఆశాజ్యోతి పాఠశాలకు రూ. 10,000, ఆదిత్య బధిరుల పాఠశాలకు రూ.5,000 విరాళంగా ఇచ్చారు. జంక్షన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పూర్వ లయన్స్ గవర్నర్ వీరమాచనేని రామబ్రహ్మం విద్యార్థులకు రూ.5,000 ఉపకారవేతనాలందించారు. క్లబ్ అధ్యక్షులు మూల్పూరి సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో మేడికొండ బుచ్చిబాపయ్య పతాకావిష్కరణ చేశారు. అక్కినేని ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గోపాల మిత్రలకు ప్రశంసాపత్రాలు



ప్రశంసాపత్రాలందుకున్న గోపాలమిత్రలతో పశుగణాభివృద్ధి సంస్థ అధికారులు

గన్నవరం (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా వ్యాప్తంగా కృత్రిమ వీర్యధారణలో ఉత్తమ పనితీరు కనబరచిన గోపాలమిత్రలకు, గోపాలమిత్ర సూపర్‌వైజర్లకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందించారు. గన్నవరం ఘనీకృత వీర్యబ్యాంకు ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉత్సవాలకు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు గోవాడ అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన చేతుల మీదుగా అయిదుగురు గోపాలమిత్రలను, ముగ్గురు సూపర్‌వైజర్లను సత్కరించారు. సంస్థ కార్యనిర్వహణాధికారి ఠాగూర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

వేడుకగా కృష్ణాష్టమి పండుగ!



స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీ



ఉట్టి ఉత్సవంలో గీతాంజలి విద్యార్థులు

ప్రసాదంపాడు(విజయవాడ గ్రామీణం),న్యూస్‌టుడే : ప్రసాదంపాడు యాదవుల బజారులో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ మోహన్ స్వామివారిని దర్శించుకున్నారు. ఉప సర్పంచి కొమ్మా కోట్లు ఆధ్వర్యంలో సుమారు 4 వేల మందికి అన్నసంతర్పణ చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ఎంపీటీసీ శ్రీనివాసరావు, కొల్లా ఆనంద్ కుమార్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, భక్తులు తదితర నాయకులు పాల్గొన్నారు.

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం): రాధాకృష్ణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామవరప్పాడు కల్యాణి టెంట్ హౌస్ ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహిచారు. ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీమోహన్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుమారు 7వేల మందికి అన్నదానం చేశారు. సాయంత్రం శోభయాత్ర నిర్వహించారు. వార్డు సభ్యుడు శ్రీనివాసరావు యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

రామవరప్పాడు(విజయవాడ గ్రామీణం): యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామవరప్పాడు వేమినేని రామస్వామి వీధిలో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహంచారు. ఎమ్మెల్యే వంశీ మోహన్ పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమం కోలాహలంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యాదవ సంక్షేమ అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : స్థానిక సాయిగీతాంజలి విద్యాసంస్థల్లో మంగళవారం ఉట్టి ఉత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

దావాజీగూడెం (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : శ్రావణ మంగళవారం పురస్కరించుకొని గన్నవరం మండలం దావాజీగూడెంలోని సీతారామాంజనేయ దేవస్థానంలో స్వామివారికి 25వేల పత్రాలతో ప్రత్యేక పూజ చేశారు.

నేటి నుంచి 'తపాలా' సమ్మె

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బుధవారం నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు సంఘ రాష్ట్ర అధ్యక్షులు దోమా రఘుబాబు ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సమ్మె నోటీసు ఇచ్చి 100రోజులు దాటినప్పటికీ కేంద్రప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సమ్మెకు దిగక తప్పడం లేదని ఆయన మంగళవారం గన్నవరంలో వివరించారు.

అక్రమ మద్యం వ్యాపారంపై దాడులు

గన్నవరం (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా స్వాతంత్ర్య దినోత్సవం రోజు మద్యం అమ్మకాలు చేస్తున్న దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. మండల పరిధిలోని 21 మద్యం దుకాణాలకు సీళ్లు వేసినప్పటికీ, చిక్కవరం ప్రాంతంలో ముందే అమ్మకానికి సిద్ధం చేసిన 45బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మంగళవారం పొద్దుపోయిన తర్వాత వీరపనేని గూడెంలో నిర్వహించిన దాడుల్లో 135సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ సీఐ పాండురంగారావు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించాలి

ఎనికేపాడు (విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : మొక్కలు నాటటం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎనికేపాడు గ్రామ తెదేపా అధ్యక్షుడు కోనేరు సుబ్బారావు తెలిపారు. మంగళవారం వనం మనం కార్యక్రమంలో భాగంగా ఎనికేపాడులో 300 మొక్కలు నాటారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు.

18న అన్నదానం

పి.నైనవరం(విజయవాడ గ్రామీణ): పి.నైనవరంలో కృష్ణాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రామాలయం సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చేబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. 18వ తేదీన అన్నదానం ఉంటుందన్నారు.

పోటీతత్వం ఉండాలి

ఇందుపల్లి (ఉంగుటూరు), న్యూస్‌టుడే : విద్యార్థులు చదువులో పోటీతత్వం అలవరుచుకోవాలని తుమ్మల ఫౌండేషన్ ఛైర్మన్ రామారావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరం పదో తరగతిలో ప్రతిభ చూపిన గంగోత్రి, బేబి శిరీషకు రూ.5వేలు చొప్పున నగదు బహుమతి అందించారు. పోటీపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. మధిరపాడు సర్పంచి మోహన రూప, ప్రధానోపాధ్యాయులు వి.రాధకృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

'కాపులకు చంద్రబాబు న్యాయం చేస్తారు'

అంపాపురం (హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : కాపు సామాజికవర్గం సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు అమలు చేస్తున్నారని, భవిష్యత్తులో మరింత మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటారన్న నమ్మకం ఉందని అఖిల భారత కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడారు. సోమవారం విజయవాడలో నిర్వహించిన సమావేశం సందర్భంగా చంద్రబాబు కాపు రిజర్వేషన్లతో సహా పలు అంశాలపై చర్చించారని, తమకు న్యాయం చేస్తారన్న భరోసా కాపు ప్రతినిధులకు కల్గిందన్నారు. కాపు కార్పొరేషన్ ఇప్పటికే స్వయం ఉపాధి, విదేశీ విద్య వంటి వాటికి చేయూతనివ్వడం వల్ల క్షేత్రస్థాయిలో మంచి స్పందన వ్యక్తమవుతుందన్నారు.

భక్తిశ్రద్ధలతో మోక్షారోపణ మహోత్సవం

బోడపాడు(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : బోడపాడులోని ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో మరియమ్మ తల్లి మోక్షారోపణ మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పురవీధుల్లో విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఫాదర్ రత్నస్వామి మాట్లాడుతూ.. మరియమ్మ కటాక్షంతో గ్రామం చల్లగా ఉండాలని, ప్రజలకు మోక్షం కల్పించేందుకే ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సర్పంచి కర్రె విజయకుమార్, ఎంపీటీసీ తాడంకి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఏసీపీలు జి.రామకృష్ణ, కె.శ్రీనివాసరావు, కె.శ్రావణి, ఎస్.రమేష్‌బాబు, కె.ప్రకాశ్‌బాబు, వి.వి.నాయుడు, డి.శ్రావణ్‌కుమార్, వి.ఎస్.ఎన్.వర్మ, కె.శ్రీనివాస్.

మువ్వన్నెలు మెరిసె..

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



మచిలీపట్నం: విద్యార్థుల నృత్యప్రదర్శన



విజయవాడ పరేడ్ మైదానంలో చిన్నారులతో విదేశీయుల సందడి



విజయవాడ కృష్ణలంకలో ప్రదర్శిస్తున్న భారీ జాతీయపతాకం





ఏ మేరా జహా..
ఏ మేరా ఇండియా...



ఝల్లుమన్న జానపదం



స్వాతంత్ర్య దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. విజయవాడలో మంగళవారం పోలీస్ పేరెడ్‌గ్రౌండ్స్‌లో పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసుశాఖలో విశిష్టసేవలు అందించిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీసు సేవా పతకాలు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట



మచిలీపట్నంలో ఆర్థికమంత్రి యనమల నుంచి ఉత్తమ ఉద్యోగుల అవార్డులు తీసుకుంటున్న జిల్లా అధికారులు..డీఆర్వో వేణుగోపాలరెడ్డి,జడ్పీసీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డీపీవో ఆనందబాబు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, సర్వే ఏడీ విజయకుమార్, బీసీవెల్ఫేర్ డీడీ యుగంధర్,ఎక్సైజ్ డీసీ సత్యప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖరరాజు, ఎస్ఎస్ఏ పీవో ప్రసాద్‌బాబు, వ్యవసాయశాఖ జేడీ నర్సింహారావు, డీఎంహెచ్ఓ శాస్త్రి, డ్వామా పీడీ రాజగోపాల్, డీఎఫ్ఓ బెనర్జీ,కేడీసీసీబీ డీజీఎం రంగబాబు, పౌరసరఫరాలశాఖ ఏఎస్ఓ ఎన్‌వీరాముడు,డివిజనల్ పీఆర్వో ఎస్ వీ మోహనరావు.



పోలీస్ కమిషనర్ నుంచి మహోన్నత సేవాపతకం అందుకుంటున్న ఏసీపీ (ఈస్ట్‌జోన్) వి.విజయభాస్కర్; ఉత్తమ సేవా పతకాలు అందుకుంటున్న డి.శ్రావణ్‌కుమార్ (ఏసీపీ), వి.శ్రీనివాస్ (పీసీ, ట్రాఫిక్), బి.లక్ష్మణరావు (ఏఆర్ హెడ్), సేవాపతకాలు అందుకుంటున్న పి.సత్యానందం, ఎండి.అజంతుల్లా, బి.గుణరాం, ఎస్.రామారావు, అయూబ్‌ఖాన్, ఎం.వీరయ్య, ఆర్.కృష్ణకుమారి, జి.ఎస్.బాబాజీ, ఎం.విజయలక్ష్మి, ఎన్.తిరుమలరావు, ఎ.వి.వి.మాధవరావు, ఎ.ఏలయ్య, జె.రవిబాబు.

ప్రతి మది మురిసె

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

దేశభక్తి ప్రబోధిత సాంస్కృతిక అంశాలు మచిలీపట్నంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలకు వన్నె తెచ్చాయి. జిల్లా పోలీస్‌పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో పలు విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహ భరితంగా ఆయా గీతాలకు అనుగుణంగా చేసిన ప్రదర్శనలు మన్ననలు పొందాయి. ప్రభుత్వ పథకాలకు ప్రతీకలుగా నిలిచిన శకటప్రదర్శన ఆకట్టుకుంది. పలు ప్రభుత్వ శాఖలు జిల్లా ప్రగతిపై సాధించిన లక్ష్యాలు, అభివృద్ధి అంశాలతో స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి.

- న్యూస్‌టుడే, మచిలీపట్నం





జగయ్యపేటలో పిరమిడ్ విన్యాసం







డోలారే.. డోలారే...



మచిలీపట్నం: ప్రదర్శనలో మొదటి బహుమతి అందుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటం



విజయవాడ రైల్వే మైదానంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం ధనుంజయులు



విజయవాడ: ఎన్జీవో కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు, నాయకులు.



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న కలెక్టరేట్ ఉద్యోగులు ఆనంద్, కల్పన, లక్ష్మీప్రసీద,కలెక్టర్ గన్‌మెన్ బాలకృష్ణ, విజిలెన్స్ తహసీల్దారు ఇందిరాదేవి,ఎస్సీ కార్పొరేషన్ ఈఓ లావణ్య, పీఆర్ఏఈ అనూరాధ, డీపీవో కార్యాలయ జేఏ సౌజన్య, సీడీపీవో కే.గ్లోరీ, జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి కె.రమేష్, జడ్పీ సూపరింటెండెంట్ దారపు శ్రీనివాస్, ఎంపీడీవో జి.సూర్యనారాయణ, సీఐలు మూర్తి, వాసవి, సత్యకిశోర్, ఎస్సై హబీబ్‌బాషా,డీఈఓ కార్యాలయం ఉద్యోగులు వెంకటేశ్వరరావు, అశోక్, స్కౌట్అండ్ గైడ్స్ కార్యదర్శి కైలాసపతి,రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి....

అతిథి తరలిరాగా....


గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు..

కదన నారీ


కవాతులో మహిళలు..

చిరు భారతం


స్కౌట్ బ్యాండ్‌లో విద్యార్థులు

స్వాతంత్ర్య జ్ఞాపకం


తారకరామ మైదానంలో యువత ఉత్సాహం

భళా.. కళ


వేదిక్ వర్సిటీ విద్యార్థుల యోగా ప్రదర్శన

సాములో మేము


శ్రీ చైతన్య పాఠశాల (తిరుపతి) విద్యార్థుల ప్రదర్శన


విరబూసిన సంస్కృతి


విద్యార్థినుల దక్షిణాది నృత్య ప్రదర్శన

సువర్ణ ప్రగతి త్రివర్ణ తిరుపతి..!

అబ్బురపడేలా స్వాతంత్ర్య దినోత్సవం




కళ్లలో స్వేచ్ఛా కాంతి

వరుణుడు కరుణించగా.. అతిథులు తరలిరాగా.. కమ్ముకున్న నీలి మేఘాల మధ్య..ఆధ్యాత్మికత ఉట్టిపడే తిరునగరిలో.. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది..సప్తగిరుల సాక్షిగా.. సువర్ణ ప్రగతి వెల్లివిరిసింది.. ప్రకృతి అందాల నడుమ.. వేంకన్న నామాలు చూస్తుండగా.. స్వాతంత్ర్య వేదిక కనువిందు చేసింది.. భారతీయ హృది ఉప్పొంగింది.. వెరసి.. తిరుపతిలో రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. మంగళవారం ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు సీఎం చంద్రబాబునాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..సాయుధ దళాలతో పాటు.. వివిధ ప్లాటూన్ల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. .శకటాలను ఈసారి కొత్తగా తీర్చిదిద్దారు..అటవీశాఖ శకటానికి మొదటి బహుమతి లభించింది..పోలీసు అధికారులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. తర్వాత వారందరితో ఫొటోలు దిగారు. ఈనాడు,తిరుపతి

ఐకమత్యమే మహా బలం


ఆకట్టుకున్న బైక్ రైడర్స్ విన్యాసం..


అధినాయక వందనం: జాతీయ పతాకానికి సెల్యూట్ కొడుతున్న సీఎం


సాహసమే ఊపిరిగా...


వేంకన్న తరలి రాగా...

బాహు విన్యాసం


బాహుబలి వేషధారణలో ద్విచక్రవాహన రైడర్


ఉరిమే ఉత్సాహం


ఒంటిని విల్లులా మలచి

త్రివర్ణం... యువతరంగం


జెండా రంగుల టీషర్టుల్లో విద్యార్థినులు

తిరుమల మిలమిల


ఆకట్టుకున్న తితిదే శకటం

శిఖరమంత భక్తి


పర్వతారోహణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ విద్యార్థుల ప్రతిభను చాటి చెబుతున్న శకటం

ప్రకృతి.. స్వర్ణాంధ్ర ఆకృతి


వినూత్నంగా పర్యాటక శాఖ శకటం

అదిరే.. అభినయం


తితిదే సాంస్కృతిక కళాశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పద్మావతి పరిణయమాడగ..


పశ్చిమ గోదావరి ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

సింగిల్‌హ్యాండ్ డ్రైవింగ్ Dec 2014 Model 8500 KM తిరిగిన ఆటోగేర్ Celerio కొత్తదనం కూడా మాయని కారు 3,90,000/- అమ్మబడును. ✆ 90104 52973.

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ & మూతలు తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరకు కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 98483 43452.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, విజయవాడ. 88972 67259.

ప్లాస్టిక్ పరిశ్రమ. మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57528.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్: @ 9711069965, 9643727150.

EDUCATION

HOME TUITIONS

హ్యాపీ హోమ్ ట్యూషన్స్ - KG - PG, Inter, CA- CPT, IIT, JEE Mains, Eamcet, NEET, UG, PG, MBA, MCA. ట్యూటర్స్‌కి వెల్‌కం. ✆ 78938 63481.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH CARE

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

చెదల నివారణకు భారతదేశం పెస్ట్ కంట్రోల్ చెదలకు 5 సం.లు; బల్లులు, బొద్దింకలకు 6 నెలలు, వాసనలేని, మరకలు పడనివి, VIJ. ✆ 94411 06194, 98669 30889.

INDUSTRY

INDUSTRIAL SHED

Industrial Shed With 53 Hp Power, 4000sqft Built-up, 500sqy, at IDA Guntur For Sale. cont: 9393604144

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయి జ్యోతిష్యాలయం జ్యోతిష్యం అంటే కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేదికాదు. పుట్టుకతో వచ్చిన హస్త నుదుటిరేఖలు (తలరాతలు) బట్టిచెప్పేదే జ్యోతిష్యం. స్త్రీ/పురుష సంప్ర: 87905 74488.

వివాహ/ ఉద్యోగ/ ఆరోగ్య/ సంతాన/ వాస్తు మొ॥ జీవిత సమస్యలు, తప్పిపోయినవారి ఆచూకీ తేదీతో సహా ఖచ్చిత ఫలితాలకు, పరిష్కారానికి సంప్ర॥ ఆదిత్య నారాయణ, విజయవాడ-3, ✆ 95425 54554.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

L&T హైటెక్ సిటీ వెనుక 150, 285 చ.గ.ల్లో ఇండిపెండెంట్, డ్యూప్లెక్స్ హౌస్‌లు మరియు 36 లక్షలుకే 2 BHK ఫుల్లీ ఫర్నిష్ ఫ్లాట్స్. బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. ✆ 88856 82299.

పటమట NSM స్కూల్‌కి అతిదగ్గర్లో ఫుల్లీ ఫర్నిష్డ్, 3 BHK ఫ్లాట్స్ మరియు 100 చ.గ.లు ప్లాట్లు అమ్మబడును. ✆ 74161 61515.

FLAT FOR SALE

NTR హౌసింగ్ ప్రీమియం అపార్ట్‌మెంట్స్ విజయవాడ బందరు రోడ్డుకు అతి దగ్గరలో 2 BHK & 3 BHK ఫ్లాట్స్ ఆధునిక సదుపాయాలతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. సంప్ర॥ 92464 82022, 94401 20033, 73372 43565.

పోరంకి బందరురోడ్డుకి దగ్గరగా SGR టవర్స్ నందు 38 ల॥ నుండి 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధంగా వున్నవి. ✆ 92489 31111.

HOUSE FOR SALE

41 లక్షలకే ఇండివిడ్యువల్ హౌస్‌లు & డూప్లెక్స్ హౌస్‌లు 80% లోన్ సౌ॥తో ★ VJA సిటీ పరిధిలో ★ బందరు రోడ్డుకి దగ్గరగా అమ్మకం. ✆ 94926 74836.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

120 చ.గ.లలో G+2 RCC 2 B/R బిల్డింగ్, SIHS Colony, 5th Cross, Q. No. 82, Vidyadharapuram, VJA-12. Cont: 98481 06118.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 92464 60822.

ఓంకారేశ్వర్ హౌసింగ్ రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహనిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర. ✆ 83670 55599.

REPAIRS

Samsung, Sony, L.G. LED/ LCD అన్ని కంపెనీల T.V. లను మీ ఇంటివద్దకే వచ్చి రిపేరు చేయబడును. (పానల్ రిపేరు) మరియు మా వద్ద పాత T.V లు అమ్మబడును/ కొనబడును. కేశవ ఎలక్ట్రానిక్స్. ✆ 0866-6637555, 93932 63555, 93929 96599.

TO-LET

2BHK ఇండిపెండెంటు ఇల్లు గోసాల పంచాయతీ ఆఫీస్‌కు దగ్గర, M.B.M.R కాలనీలో 5000/- అద్దెకు కలదు. ఉద్యోగస్థులకు మాత్రమే. ✆ 80084 15242.

COMMERCIAL

విజయవాడ బెంజికంపెనీ దగ్గర NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft గోడౌన్స్‌కు, కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. Ph.No. 9908046666, 9705977715.

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

ప్రముఖ కంటి ఆసుపత్రి కొరకు యంగ్ లేడీ రిసెప్షనిస్ట్, నర్సు (GNM) PRO & ఆయా కావలెను. ఆకర్షణీయమైన జీతం. 16, 17, 18, 19, 20 తేదీలలో ఇంటర్వ్యూకి హాజరు కావలెను. టైమింగ్స్ 9AM - 8PM. ✆ 94413 64655, 0866-2433791.

JSK Technologies Hiring Web Reseachers & Marketing Exe. Salary CTC 84,000 to 1,80,000 Per Annum. ✆ 0866 - 2476288.

Wanted Centre Associate at Grow PWD VIJ, Preferable MSW (or) 2 + Exp in Marketing. vacancys.india@gmail.com ✆ 70329 01647.

B.Tech Civil/ Mech/ EEE/ EC (Freshers) Accountants. Exp, Hardware & Net Working/ ITI/ Diploma/ Admin Comp - Operators. ✆ 76590 33855.

Wanted Field/Marketing Executives for Bank Loans, Q:10th, Inter, Degree. Contact with your Resume. Cell: 96429 55788.

Wanted Senior Audit Assistant. B.Com/ M.Com, 2-5 Years Experience. Computer Knowledge for a Reputed C.A Firm in VJA-2. Mail: rao_maddula@yahoo.com ✆ 98481 47063.

A Leading Abroad Educational Company Requires 1. Marketing Executives-3, Telecallers-5. Eligibility Any Degree. Attractive Salary & Incentives. Cont: 94941 11144, 88856 41144.

Wanted Sales Executives. Q: Any Degree/ MBA. ★ Plot No. 34, KP Nagar, VJA. ✆ 99499 79444.

English Social & Mathematics Teachers ★ Study Room Incharges and Computer Teachers. Cont: M.K. Gandhi School, Labbipet. ✆ 85199 51666.

Data Entry Operators (FEM): Typing Speed WPM/ 40 to 60. Salary: 6K to 8K/ Home based Projects on Monthly Payments. ✆ 81064 28630/ 95538 91525.

Urgently Required Telecallers for UK & US BPO Callcenter. Note: This is not a Consultancy. Call: 97055 95849, 99894 77420.

కంప్యూటర్ ఉన్నవారికి Online Home based డేటా ఎంట్రీ (టైపింగ్) వర్క్స్ కలవు. డైలీ పేమెంట్స్ కలవు. No Targets. ✆ 90591 00048.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, విజయవాడ, గుంటూరు, మంగళగిరిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 9121572916.

వినాయక్ థియేటర్ సినిమాహాల్‌లో బుకింగ్ & క్యాంటీన్‌లో చేయుటకు క్లర్క్స్ కావలెను. జీతం: 7 వేలు, 10th పాస్, ఓనర్: Dr. గాంధీ గారిని సంప్ర. ✆ 81062 13825.

Airtel సంస్థనందు పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Opp: SBI, గాంధీనగర్. ✆ 99084 42541, 96765 40172.

ప్రముఖ గైనిక్ హాస్పిటల్‌లో పనిచేయుటకు GNM, ANM మహిళా అభ్యర్థులు మరియు ఆయాలు కావలెను. సంప్రదించండి. ✆ 93973 41745.

ప్రముఖ Ad ఏజెన్సీలో పనిచేయుటకు ఫొటోషాప్ డిజైనర్, Tata Ace డ్రైవర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, వెల్డర్ కావలెను. సంప్ర: 98665 01439.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్ టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

బావాజిపేటలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, జీ: 9 వేలు 4 W/Off 9 గం॥ డ్యూటీ, వ: 22-45, 10th P/F 1st కే శాలరీ. ✆ 97001 39558, 73960 62532.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అపార్ట్‌మెంట్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన అభ్యర్థులు కావలెను. శాలరీ & ఆకర్షణీయమైన ఇన్సెంటీవ్స్ కలవు. ✆ 91000 83333.

Kotak Bank అనుబంధ సంస్థలో మేనేజర్స్, టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వ: 27 to 60 Yrs. జీతం + ఇన్సెంటివ్స్ 50 వేలు వరకు. ✆ 80087 29735.

మా స్టోరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డెలివరి బాయ్స్ కావలెను. విజయవాడ లోకల్ వారికి ప్రాధాన్యత సంప్ర: 7032900500.

విజయవాడలోని ప్రముఖ హోటల్‌నందు పనిచేయుటకు అనుభవంగల రిసెప్షనిస్ట్స్ కావలెను. వెంటనే సంప్రదించండి: ✆ 70955 37777.

1టౌన్, హోల్‌సేల్ ఆటోమొబైల్ షోరూంలో పనిచేయుటకు Tally వచ్చి, అనుభవం ఉన్న ఎకౌంటెంట్ కావలెను. ✆ 98498 35616.

ప్రముఖ ఆటోమొబైల్ ఫైనాన్స్ కం.లో పనిచేయుటకు లేడీ టెలికాలర్ అ: ఇంటర్/ డిగ్రీ. సంప్ర: కీర్తి ఫైనాన్స్, 1వ లైను, భావాజీపేట, విజయవాడ- 3. సంప్ర: 91330 25777, 92469 22778.

మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్ వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారంవారం పేమెంట్స్. Qul: 10th+ VJA. ✆ 79938 21967, 88977 64285.

కారు డ్రైవర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. మరియు కారు డ్రైవింగ్‌తోపాటు ఆఫీసుపని కూడా చేయువారికి ప్రాధాన్యత. సంప్రదింపు ఫోన్: 98491 20202.

అర్జెంట్‌గా ప్రముఖ సంస్థలలో వర్క్‌చేయుటకు అనుభవం గల Tally పర్సన్స్ (F), సిస్టమ్ ఆపరేటర్ (M/F), డెలివరీ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ (M/F) కావలెను. ✆ 85200 04673.

ప్రభుత్వ అనుబంధ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. జీ: 5-25 వేలు, వ: 25+, ఖాళీలు: 10, అ: 10 ఆపైన, టైం 10-4 PM. ✆ 83748 43332, 97052 71010.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశిమినిటూర్, కాశి ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567



మహనీయుల ఆశయాలు నెరవేర్చాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న రామకృష్ణ, శంకర్ తదితరులు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : దేశంలోని ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో చిక్కుకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ హనుమాన్‌పేట సీపీఐ రాష్ట్ర కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70ఏళ్లు గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. మహనీయుల ఆశయాలు నెరవేరాయా? అనే విషయమై మేధావులు, లౌకికవాదులు, రాజకీయ పార్టీలు సమీక్షించుకోవాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భాజపా, సంఘ్ పరివార్ శక్తులు, ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ, పెన్మొత్స దుర్గాభవానీ, వై.చెంచయ్య, కె.వి.వి.ప్రసాద్, సి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సీపీఐ నగర కార్యాలయంలో కూడా నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ నేతృత్వంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

పోలవరంపై తప్పుదోవ పట్టిస్తున్న తెదేపా: కాంగ్రెస్

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి నరహరశెట్టి నరసింహారావులు విమర్శించారు. పోలవరం నిర్మాణం, పురోగతి, నిధుల కేటాయింపుపై కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని ప్రశ్నిస్తుంటే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారంటూ అధికారపార్టీ నాయకులు ఎదురుదాడి చేస్తున్నారన్నారు. మంగళవారం ఆంధ్రరత్నభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వీరు పోలవరంపై తెదేపా వైఖరిని దుయ్యపట్టారు. పోలవరం, రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై పోరాటం చేయాల్సిన చంద్రబాబు రాజకీయ స్వార్థంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెదేపా నాయకులకు ధైర్యం ఉంటే పోలవరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు విసిరిన సవాల్‌ను స్వీకరించాలని కోరారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నలు కేవీపీ లేఖపై నోటికి వచ్చినట్లు మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందని తెలిపారు. కేవీపీ పోలవరం ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని రుజువు చేయగలరా? అని ఉమ, బుద్దా వెంకన్నలకు సవాలు విసిరారు. రుజువు చేస్తే కేవీపీ రాజ్యసభకు రాజీనామా చేస్తానన్నారని లేని పక్షంలో మీరు మీ పదవులను వదులుకునేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. పోలవరం 7 ముంపు మండలాలను విలీనం చేస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తానని చంద్రబాబు చెప్పుకోవటం పచ్చి అబద్ధమని దీన్ని రుజువు చేసేందుకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. వేదిక ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని కొలనుకొండ శివాజీ, నరహరశెట్టి నరసింహారావు పేర్కొన్నారు.

ఏరీస్ స్టాల్ ప్రారంభం

పటమట, న్యూస్‌టుడే: నగరంలోని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ కమ్ నర్సరీ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ముంబయికు చెందిన ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ స్టాల్‌ను ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు మంగళవారం ప్రారంభించారు. ఏరీస్ అందిస్తున్న ఉత్పత్తులను మంత్రి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు ఐదు రకాల నూతన ఉత్పత్తులను కూడా మార్కెట్‌కు విడుదల చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ కోనేరు శ్రీధర్, జెడ్పీ ఛైర్ పర్సన్ గద్దె అనూరాధ, హార్టికల్చర్ కమిషనర్ చిరంజీవి చౌదరి పాల్గొన్నారు.

గోసంరక్షణ ముసుగులో దాడులు తగదు: ఓపీడీఆర్



మాట్లాడుతున్న భాస్కరరావు

గాంధీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా ప్రభుత్వం గోసంరక్షణ పేరిట మైనారిటీలు, దళితులపై దాడులకు పాల్పడడం సరి కాదని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కరరావు అన్నారు. మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరిట భూసేకరణ చట్టం-2013 లాంటి ప్రజాస్వామిక చట్టాలను ఉల్లంఘించి పర్యావరణ వినాశక, జీవన విధ్వంస ప్రాజెక్టలను నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బూటకపు ఎన్‌కౌంటర్లు, లాకప్ డెత్‌లు, జైల్లో చిత్రహింసలు పెట్టడం సరికాదన్నారు. హిందీ భాషను దేశభాషగా అభివర్ధిస్తూ ఇతర భాషలను తక్కువ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఆంగ్ల భాషను ఏకైక అనుసంధాన భాషగా గుర్తిస్తూ చట్టం చేయాలని కోరారు. సమావేశంలో ఓపీడీఆర్ నాయకులు ఎస్. మనోహర్, సాంబశివరావు, బి. నరసింహ, ఆర్. రామ్‌కుమార్, టి. ఈశ్వర్, ఎం. డి. భాషా, వివేక్‌రంజన్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	10:55	బుధవారం మినహా
విశాఖపట్నం	15:35	బుధవారం మాత్రమే
తిరుపతి	7:55	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	15:50	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

విజయవాడలో ఈనాడు

✪ ఉదయం 10.30 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరించాలంటూ కార్మికుల ప్రదర్శన, 11.30 గంటలకు గాంధీనగర్ అలంకార్ కూడలిలో ధర్నా చౌక్‌లో నిరసన.

✪ సాయంత్రం 6.45 గంటలకు దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సప్తతి ఉత్సవాల సందర్భంగా స్వరాజ్యసమరం ప్రధానంగా, 5వేల సంవత్సరాల దేశచరిత్ర ఇతివృత్తంగా 'స్వతంత్ర భారతి' రూపక ప్రదర్శన

- న్యూస్‌టుడే, గవర్నర్‌పేట.

అమరావతి సమాచారం

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు చేస్తారు. ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్లకు శాంతి కళ్యాణం నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 108 బంగారు పుష్పాలతో రుత్వికులు స్వర్ణపుష్పపూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,500 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.



రూ.300 దర్శనం టిక్కెట్లు : ఆగస్టు 22 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు జారీ చేస్తారు.

కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న మేరకు కేటాయిస్తారు.

అర్జిత సేవలు : అక్టోబరు 14, 15వ తేదీకి బుధవారం జారీ చేయనున్నారు.

ఈ దర్శనం కేంద్రాల్లో లభ్యమయ్యే సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ, విశేష పూజలు

గమనిక : దర్శనం, సేవా టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఆధార్, పాస్‌పోర్టు, పాన్ కార్డులలో ఏదో ఒకటి తమ వెంట తీసుకురావాలి.

✪ రూ.300 టిక్కెట్లు పొందాలనుకునే భక్తులు ఎంత మందైనా వారికి సంబంధించిన ఆధార్ పత్రాలు తీసుకుని ఒక వ్యక్తి వచ్చి తీసుకోవచ్చు.

✪ సేవా టిక్కెట్లు కావాల్సిన భక్తులు ప్రతి ఇద్దరికి ఒకరు విధిగా కేంద్రానికి రావాలి.

✪ వాట్సాప్, చరవాణిలో ఉన్న గుర్తింపు పత్రాలు ఆమోదించరు.

✪ కేంద్రం తెరిచి ఉండే వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు, ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 2 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు. ప్రతి మంగళవారం సెలవు.

- న్యూస్‌టుడే, లబ్బీపేట (విజయవాడ సిటీ)

స్వరాజ్యమైదాన్ రైతుబజారులో (నిన్నటి ధరలు)

విజయవాడ సబ్‌కలెక్టరేట్: వంకాయలు రూ.22/25, టమాట రూ.38, బెండ రూ.16, పచ్చిమిర్చి రూ.16, కాకర రూ.13, బీర రూ.12, క్యాబేజి రూ.18, క్యారెట్ రూ.50, దొండ రూ.14, బంగాళదుంప రూ.13, ఉల్లిపాయలు రూ.21, గోరుచిక్కుళ్లు రూ.18, దోస రూ.12, సొర రూ.6/5, పొట్ల రూ.10/8, అరటికాయ రూ.8/7, చామదుంప రూ.25, ములక్కాయ రూ.5/6, ఆకు కూరలు కట్ట రూ.2, కంద రూ.24, బీట్‌రూట్ రూ.22, కీరదోస రూ.18, బీన్స్ రూ.56, క్యాప్సికమ్ రూ.46, నిమ్మ (డజను) రూ.14/12, కొత్తిమీర కట్ట రూ.5/10, పుదీనా రూ.3/7, ముల్లంగి రూ.8, పచ్చిమామిడి రూ.6/8, అల్లం రూ.66. **గమనిక:** పటమట, కేదారేశ్వరపేట రైతుబజార్లలో కూడా ఇవే ధరలు వర్తిస్తాయి.

సినిమాలు



నేనే రాజు నేనే మంత్రి.. అన్నపూర్ణ, అలంకార్, వెంకటస్వర్ణ ప్యాలెస్, శ్రీనివాసమహల్, నీలిమ, రాంగోపాల్, దుర్గామహల్, వెంకటకృష్ణ (పోరంకి), శ్రీరామచంద్ర (కంకిపాడు), వెంకటేశ్వర డీలక్స్ (ఇబ్రహీంపట్నం), **జయ జానకి నాయక..** అప్సర, స్వర్ణప్యాలెస్, సౌమ్య, స్వర్ణలక్ష్మి (పాయకాపురం), వెంకటేశ్వర డీలక్స్ (పాయకాపురం), శ్రీనివాస (పోరంకి), శ్రీచంద్ర (కంకిపాడు), శివకృష్ణ (కొండపల్లి) **లై...** శైలజ, శకుంతల, నవరంగ్, రాజకుమారి, స్వాతి, రాఘవేంద్ర, వినాయక్, విజయలక్ష్మి (కానూరు), బాలాజీ సినీవిల్లా (పోరంకి), విజయలక్ష్మి (కంకిపాడు), బాలాజీ (ఇబ్రహీంపట్నం), **నక్షత్రం..** జయరాం, **గౌతమ్‌నంద..** వెంకటేశ్వర ప్యాలస్, **లై..., నేనేరాజు నేనే మంత్రి, జయ జానకి నాయక..** రవీంద్రసినిమాస్ (పాయకాపురం), **ఫిదా..** కపర్ధి, రామకృష్ణ, **లంక..** కళ్యాణచక్రవర్తి,

ఐ3 - రాజ్, యువరాజ్: ఫిదా, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై.

మీరజ్ సినిమాస్ (గాంధీనగర్): జయ జానకి నాయక, నేనే రాజు నేనే మంత్రి, లై

సినీ పోలీస్ (PVP) (యం.జి. రోడ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా,

క్యాపిటల్ సినిమాస్ (బెంజిసర్కిల్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథా, The Emoji Movie

Y. Screens: (బస్టాండ్): జయ జానకి నాయక, లై, నేనే రాజు నేనే మంత్రి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాటీ్న: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్ షో: శభాష్ సూరి(ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హెల్తీ పౌడర్ విత్ బనానా, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – మ్యాంగో సలాడ్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసర కట్టు, బెండకాయ వేపుడు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – మాక్రోనీ చీజ్ బాల్స్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - ఫిష్ కలీయ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ బట్టర్ చికెన్, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్యూవర్స్ స్పెషల్) – మస్టర్డ్ చికెన్ స్క్యూవర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తోటకూర గారెలు, మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ – స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, సా.5.15: స్నాక్స్ – వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మి, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: స్నేహమంటే ఇదేరా, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: ఒక్కడు, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమ గాథ.

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్‌ఫాదర్, 07-45 టీవీ స్పెషల్ : బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

ఆశల సాగు.. అవాంతరాలే..

లక్ష్య సాధనకు దూరంగా..



ఇలా.. పొలంగట్టుపై మోటారు ఇంజిన్ ఉంటేనే సాగు



ఈ ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణమైన 3.28 లక్షలకు మించి 3.43 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాలనేది లక్ష్యం. పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మొత్తం అన్ని పంటలు కలిపి 2.53లక్షల హెక్టార్లు కూడా అవుతాయో లేదోనని అధికారులే ఆందోళన చెందుతున్నారు.

ఇక వరిని తీసుకుంటే 2.35లక్షల హెక్టార్లలో సాగుఅవుతుందని అంచనాలు రూపొందించగా ఇప్పటివరకు కేవలం 1.83 లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పద్ధతుల్లో సాగైంది.

పంటలసాగులో గత ఏడాది ఎదురైన పరిస్థితులు పునరావృతం కాకుండా ఆహార ఉత్పత్తులను పెంచేందుకు జిల్లా వ్యవసాయశాఖ తగు ప్రణాళికలతో ఆ దిశగా చర్యలు తీసుకున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ సారి కూడా సాగులో ఒడుదుడుకులు తప్పేలా కనిపించడం లేదు.



హుస్సేన్‌పాలెం ప్రాంతంలో ఎండిపోతున్న పొలాలు

న్యూస్‌టుడే, మచిలీపట్నం

ప్రకృతి సహకరించక, పాలకులు పట్టించుకోక గత కొన్నేళ్లుగా సాగులో ఒడుదుడుకులు ఎదురవుతున్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి సక్రమంగా నీరు రాకపోవడంతో పట్టిసీమ నీటి ద్వారా ఎలాగోలా నానా అవస్థలు పడి సాగు చేస్తున్నారు. కానీ జిల్లాలో పూర్తిస్థాయిలో మాత్రం సాగు సాగడం లేదు. దీంతో ఆహార ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఇది తలసరి ఆదాయంపై కూడా ప్రభావం చూపుతుంది. ఈ ఏడాది అది పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశాలతో జిల్లా వ్యవసాయశాఖ కూడా ఆదిశగా చర్యలు తీసుకుంది. ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తే ఈ ఏడాది గతం పునరావృతం అవుతుందా అన్న అనుమానం కలుగుతుంది. జిల్లా వ్యవసాయశాఖ పూర్తిస్థాయిలో సాగు చేపట్టేలా ఈ ఖరీఫ్‌కు ప్రణాళికలు రూపొందించింది. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో గ్రామస్థాయి నుంచి మండలం, డివిజన్, జిల్లా వారీగా సమావేశాలు నిర్వహించి ఈ ఏడాది ఖరీఫ్‌లో 2.35లక్షల హెక్టార్లలో వరి సాగు అవుతుందని అంచనాలు సిద్ధం చేసింది. ఇప్పటివరకు కేవలం 1.83లక్షల హెక్టార్లలో మాత్రమే వివిధ పద్ధతుల్లో సాగైంది. ఆయా ప్రాంతాల రైతులు అందరూ ముందుగానే నీళ్లు వదిలి పాలకులు ఇచ్చిన భరోసాతో సాగుకు సమాయత్తమయ్యారు. ముందుగా వచ్చిన నీళ్లు మురిపించి ఆగిపోవడం, ప్రకృతి కూడా సక్రమంగా సహకరించకపోవడంతో ప్రస్తుతం శివారుసాగు ప్రశ్నార్థకంగా మారింది.

శివారు బీడేనా? జిల్లాలో గతకొన్నేళ్లుగా ఆయా ప్రాంతాల్లో శివారు పొలాలు బీడుగా మారిపోతున్నాయి. ఇలా దాదాపు లక్ష ఎకరాల వరకు బీడుగా వదిలేయాల్సి రావడంతో నమ్ముకున్న భూమి కూడు పెట్టకపోవడంతో సన్నకారు రైతులు ఏంచేయాలో తెలియక పూలు అమ్మిన చోట కట్టెలు అమ్మలేనట్లు కూలికి వెళ్లలేక పట్టణాలు వలస వెళ్లిపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. పామర్రు హెడ్ రెగ్యులేటరీ నుంచి దిగువకు రావాల్సిన నీరు రాకపోవడంతో గూడూరు మండలంలోని పినగూడూరులంక, జక్కంచర్ల, కల్పటం, ముక్కొల్లు తదితర ప్రాంతాలతోపాటు పెడన మండలంలోని జింజేరు, అచ్చయ్యవారిపాలెం, బందరు మండలంలోని తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం ఇలా పలు గ్రామాల్లోని పొలాలన్నీ బీడుగా వదిలేస్తున్నారు. బంటుమిల్లి కాలువ కింద ఉన్న బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని శివారు పొలాలదీ ఇదే పరిస్థితి. సాగుకోసం వేసిన నారుమళ్లు, వెదపొలాలు కూడా ఎండిపోతున్నాయి. ఈ ఏడాది కూడా పొలాలు సాగు అయ్యేలా కనిపించడం లేదు. శివారు ప్రాంతాలే కాకుండా మిగిలిన ప్రాంతాల్లో కూడా ఓ పక్క నాట్లువేస్తుంటే మరో పక్క నీళ్లు లేక వెలవెల బోతున్నాయి. నీటివనరులతోపాటు వర్షపునీటిని వినియోగించుకుని 25వేల హెక్టార్లలో వెదసాగు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. 30 వేల ఎకరాల్లో మాత్రమే వెదపద్ధతిలో సాగైంది. రెయిన్‌గన్స్, స్ప్రింకర్లు ఉపయోగిస్తామన్నారు. వాటి ఊసెత్తడం లేదు.

మిగిలిన పంటలదీ అదే పరిస్థితి .. వరితో మిగిలిన పంటల్లో కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. పశ్చిమ కృష్ణాలోని తిరువూరు, గంపలగూడెం, చాట్రాయి, కంచికచర్ల తదితర మండలాల్లో పత్తిలో అంతరపంటగా కందులు సాగు చేయడం, చెరకులో కూడా పంట రకాల మార్పిడి లాంటి చర్యలతో ఉత్పత్తులు పెంచే ఏర్పాట్లు చేసినా ఆశించిన స్థాయిలో రైతుల నుంచి స్పందన రావడం లేదు. వరిసాగు చేసే పొలాల దిబ్బలను కూడా ఖాళీగా వదలకుండా కందులు సాగు చేపట్టేందుకు కృషిచేస్తామని జిల్లా వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదించింది. సాధారణంగా పొలాల్లో దిబ్బలను రైతులు ఖాళీగా వదిలేస్తారు. కొంతమంది మాత్రం పశుగ్రాసానికి వినియోగిస్తారు. ఆ దిబ్బలపై కూడా పంటలు సాగు చేస్తే మంచిదే. కందిపంట సాగు చేయించాలన్న వ్యవసాయశాఖ నిర్ణయం కూడా మంచిదే. అలా చేస్తే ఉత్పత్తులు పెరుగుతాయి. కానీ కందులసాగు అంశాన్ని క్షేత్రస్థాయి అధికారులు రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారు. జిల్లావ్యవసాయశాఖ తీసుకున్న నిర్ణయాన్ని మండలాల్లోని అధికారులు అమలు చేయాల్సి ఉంటుంది. కానీ ఈ విషయంపై ఎవరూ పట్టనట్లు వ్యవహరిస్తుంటే ఫలితాలు ఎలా వస్తాయన్న విషయాన్ని గుర్తించాలి. ఇలా ఆహార ఉత్పత్తులు తగ్గిపోవడానికి కూడా అనేక కారణాలు ఉన్నాయి. వాటిని అధిగమించేందుకు లక్ష్యం నిర్ధేశించుకున్న అధికారులు దాన్ని సాధించడంలో మాత్రం చిత్తశుద్ధి చూపించడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపడితే పూర్తిస్థాయి సాగుకాకున్నా సాగు విస్తీర్ణం పెరగడానికి అవకాశం ఉంది. దీంతోపాటు పొలంగట్లు, దిబ్బలపై కందుల సాగుపై కూడా అన్నదాతలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

దిగుబడులు పెరిగేనా..?

గత ఖరీఫ్‌లో అన్ని పంటలు కలిపి 19.22లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడులు వచ్చాయి. వివిధ పంటల ఉత్పత్తులు తగ్గిపోవడం ఆక్వారంగం దూసుకుపోవడం చూసిన పాలకులు అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన కృష్ణా జిల్లాలో వరితోపాటు ఇతర ఉత్పత్తులు కూడా పెరగాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఆదిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ ఏడాది 29లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడులు సాధించడానికి చర్యలు చేపట్టారు. దిగుబడులు పెంచడానికి వ్యవసాయశాఖ ఎన్నుకున్న మార్గం బీపీటీ సాగు తగ్గించి 1061 సాగును పెంచితే గణనీయంగా దిగుబడులు పెరుగుతాయని అంచనా వేశారు. వారి అంచనా తలకిందులైంది. ఎందుకంటే ఈ ప్రాంతం ఆప్రాంతం అన్న తేడాలేకుండా జిల్లా వ్యాప్తంగా ఎక్కువశాతం రైతులు బీపీటీవైపే మొగ్గుచూపుతున్నారు. బీపీటీ సన్నరకాలు కావడం ధర ఎక్కువగా రావడంతోపాటు అపరాలకు నేల అనువుగా ఉంటుంది. అందుకే రైతులు అధికశాతం బీపీటీ రకాలనే సాగు చేస్తున్నారు. ఇప్పటివరకు సాగైన విస్తీర్ణంలో 60 శాతానికిపైగా బీపీటీనే సాగైంది.

అంతర పంటల సాగు జరుగుతోంది

పత్తిలో అంతరపంటగా కందుల సాగు జరుగుతోంది. 8,500 హెక్టార్లలో రైతులు ఈ సాగుచేపట్టారు. పొలాల గట్లు, దిబ్బలపై కూడా కందుల సాగు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. రైతులు కూడా అవగాహనతో ముందుకు రావాలని కోరుతున్నాం. బీపీటీ స్థానంలో 1061 సాగు చేయించి ఉత్పత్తులు పెంచడానికి చర్యలు తీసుకున్నాం కానీ ఎక్కువమంది బీపీటీవైపు మొగ్గు చూపడం వాస్తవమే. 1061 కూడా బాగానే సాగవుతుంది. ఏదీ ఏమైనా గత ఖరీఫ్‌కంటే ఎక్కువ ఉత్పత్తులు సాధించేలా కృషిచేస్తున్నాం. **- యు.నరసింహారావు, వ్యవసాయశాఖ జేడీ**

ఐసీడీఎస్ పథకం బలోపేతానికి పోరాటమే శరణ్యం



మాట్లాడుతున్న హేమలత, పక్కన గఫూర్, సుబ్బరావమ్మ, రోజా, వీరలక్ష్మి తదితరులు

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : ఐసీడీఎస్ పథకాన్ని బలోపేతం చేసేందుకు లబ్ధిదారుల సహకారంతో పోరాటం చేయాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు హేమలత అన్నారు. విజయవాడ గవర్నర్‌పేట మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అంగన్‌వాడీ కార్మికులు, సహాయకుల సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని, కేంద్రం ఏటా ఐసీడీఎస్‌కు కేటాయించే నిధుల్లో కోత విధిస్తోందన్నారు. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రైవేటుపరం చేసే యోచనలో ఉందని విమర్శించారు. రాబోయే కాలంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నవంబరు 9 నుంచి 11వ తేదీ వరకు దిల్లీలో అన్ని కార్మికసంఘాలు కలిసి ఆందోళన చేపడతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్మికుల సంఘం కూడా ఆందోళనలో పాల్గొనాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, సెంటర్ల విలీనం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశ్యారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి క. సుబ్బరావమ్మ, రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, గౌరవాధ్యక్షులు పి.రోజా, రాష్ట్ర నాయకులు కె.వీరలక్ష్మి, ఎంసిహెచ్.సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో కిలో ఉల్లి రూ.21

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని రైతుబజార్లకు మంగళవారం 211 క్వింటాళ్ల ఉల్లిపాయలను మార్కెటింగు శాఖ అధికారులు సరఫరా చేశారు. సోమవారం వరకూ కిలో రూ.22ల ధర ఉన్న ఉల్లిని, మంగళవారం రూ.21లకే విక్రయించారు. ఒక లారీలోని 469 సంచుల ఉల్లి సరకును నగరంలోని రైతుబజార్లకు కేటాయించారు. వీటిలో స్వరాజ్యమైదాన్ రైతుబజారుకు 168 సంచులు, పటమటకు 151, కేదారేశ్వరపేటకు 100, భవానీపురానికి 30, పాయకాపురానికి20 సంచుల ఉల్లిని పంపిణీ చేశారు. ఏడీఎం రాజాబాబు, ఎస్ఎంఎ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

మాతృభూమిపై భక్తి విశ్వాసం కలిగి ఉండాలి



వంశీకృష్ణను సత్కరిస్తున్న అతిథులు,నిర్వాహకులు

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: మాతృభూమిపై భక్తి, విశ్వాసాలు కలిసి ఉండి శత్రువుల బారినుంచి ఐక్యంగా కాపాడుకోవలసిన భాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని కళాంజలి సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి హనుమంతరాయ గ్రంథాలయంలో పలువురు ప్రముఖులను సత్కరించారు. సత్కారం అందుకున్న వారిలో తుర్లపాటికుటుంబరావు, ఘంటానారాయణరావు, వంశీకృష్ణారెడ్డి, అల్లాఉద్దీన్, శ్రీనివాసరావు, లక్ష్మిసాయిప్రియ తదితరులున్నారు. ఈసందర్భంగా తుర్లపాటి కుటుంబరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించేందుకు ఎందరో మహానుభావులతోపాటు వేలాదిమంది ప్రజలు తమ ప్రాణాలను అర్పించారన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్,ప్రసాద్‌బాబు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. చంద్రశేఖర్, తదితర గాయనీగాయకులు ఆలపించిన సంగీతవిభావరి శ్రోతలను అలరించాయి.

పిల్లల చదువులు మాతృ భాషతోనే ప్రారంభం కావాలి

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : పిల్లల చదువులు ఇంటి భాషతోనే ప్రారంభం కావాలని అప్పుడే అన్ని రంగాల్లో రాణించగలరని వికాస విద్యావనం నిర్వాహకులు పరిమి అన్నారు. గవర్నర్‌పేట మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం సాయంత్రం జరిగిన 'మీడియం-మీమాంస' అనే అంశంపై రాష్ట్ర సదస్సుల్లో ఆయన మాట్లాడారు. అమ్మభాష తెలుగులోనే బోధించాలని, అనుకున్న లక్ష్యాల సాధనకు మాధ్యమం మార్చాల్సిన పని లేదన్నారు. ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక సభ్యులు బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు తెలుగుమీడియం, ఆంగ్ల మీడియం రెండు పాఠశాలల్లో చెప్పాలని చెబుతూ, మరోవైపు ఆంగ్ల మాధ్యమంలోనే చెప్పాలని ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ విద్య బలహీనంగా ఉందని అందుకే మూడేళ్లలో 4.50 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు బడుల్లో చేరారని గుర్తు చేశారు. మధ్యతరగతి కుటుంబం వారు ఆంగ్ల మాధ్యమంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయనే భ్రమలో ఉన్నారని, వారిని మార్చాలన్నారు. ఇదే విధానం కొనసాగితే ఇటు పాఠశాలలు మూసివేయాల్సిన ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో నాగార్జున యూనివర్సిటీ పూర్వపు రిజిస్ట్రార్ జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.



పెదపూడిలో ఇంటిపై కూలిన భారీ చెట్టు

ఇంటిపై కూలిన చెట్టు

తప్పిన పెను ప్రమాదం

పెదపూడి(కూచిపూడి), న్యూస్‌టుడే : మొవ్వ మండలం పెదపూడిలో భారీ చెట్టు ఇంటిపై కూలింది. పెదపూడి బీమనది డ్రైయిన్ గట్టు వెంబడి చెట్టు ఉంది. అది ఇటీవల గాలులకు వరిగి ప్రమాదభరితంగా మారింది. దానిని తొలగించాలని సంబంధిత యజమానికి చెప్పినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో మంగళవారం కురిసిన వర్షానికి అది పూర్తిగా ఒరిగిపోయి పక్కనే ఉన్న ఆళ్ల కోటేశ్వరమ్మకు చెందిన రాతిగోడల ఇంటిపై పడింది. గోడలపై రేకులు పగిలాయి. అదే పూరింటిపై పడితే ఇంట్లో ఉన్నవారికి ఏమయ్యేదో అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయితీ అధికారులకు సమాచారం అందించగా వారు చెట్టును తొలగించారు.

పోలీసుల ఆత్మీయ సమ్మేళనం

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగర పోలీస్ కమిషనర్ గౌతమ్ సవాంగ్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిబ్బందికి మంగళవారం సాయంత్రం ఏఆర్ గ్రౌండ్స్‌లో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



గంగనమ్ డ్యాన్స్ చేస్తున్న సీపీ గౌతమ్ సవాంగ్, అదనపు కమిషనర్ రమణకుమార్, డీసీపీ క్రాంతి రాణా తదితరులు



వేడుకలను తిలకిస్తున్న పోలీసు కుటుంబ సభ్యులు

పోలీసు శాఖలో పనిచేస్తున్న కానిస్టేబుల్ నుంచి ఉన్నత స్థాయి అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గౌతమ్ సవాంగ్, అదనపు కమిషనర్ బీవీ రమణకుమార్, డీసీపీ క్రాంతి రాణా, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కళాకారులతో కలిసి వారు కూడా గంగనమ్ నృత్యం చేసి, అందరిలో ఉత్సాహాన్ని నింపారు.

విద్యాదానం గొప్పది

160 మంది విద్యార్థులకు రూ.6 లక్షల ఉపకార వేతనాల పంపిణీ

చల్లపల్లి, న్యూస్‌టుడే: అన్నిదానాల్లో కంటే విద్యాదానం ఎంతో గొప్పదని హైదరాబాద్‌కు చెందిన జస్‌సెక్యూరిటీ కార్యనిర్వాహక డైరెక్టర్ పాతిబండ్ల సాంబశివరావు తెలిపారు. మంగళవారం విజయ అకాడమీలోని విజయ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఘంటసాల, చల్లపల్లి మండలాలకు చెందిన 160 మంది విద్యార్థులకు రూ. విద్యాట్రస్ట్ ద్వారా విద్యార్థులకు ఉపకారవేతనాలతోపాటు పలు సామాజిక సేవ చేయడం అభినందనీయమన్నారు. ఎన్నారై రంగనాథబాబు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పట్టుదలతో, అంకితభావంతో సమయపాలన పాటించి చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించి సమాజంలో గుర్తింపు పొందాలని తెలిపారు.



చల్లపల్లిలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎన్నారై గొర్రెపాటి రంగనాథబాబు, సాంబశివరావు

6 లక్షలు ఉపకారవేతనాలకు సంబంధించి బ్యాంకు చెక్కులను గొర్రెపాటి వెంకట్రాయులు-ఉదయభాస్కరమ్మ విద్యాట్రస్టు ద్వారా అందచేశారు. మూడు దశాబ్దాల క్రితం నుంచి ప్రవాసాంధ్రుడు గొర్రెపాటి రంగనాథబాబు తన తల్లిదండ్రుల పేరిట గొర్రెపాటి తొలుత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఎన్‌సీసీక్యాడెట్లు జాతీయజెండాకు గౌరవవందనం చేశారు. జాతీయపతాకాన్ని ప్రవాసభారతీయుడు రంగనాథబాబు ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులు జాతీయగీతాలను ఆలపించారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి వేడుకగా జన్మనక్షత్ర పూజలు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవిలో స్వయంభువుగా వెలసిన శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి స్వామివారి జన్మనక్షత్ర ఆరుద్రోత్సవం సందర్భంగా మంగళవారం అష్టోత్తర శత కళశాభిషేక కళ్యాణ మాల పూజలు నిర్వహించారు. 108 కళశాలను ఏర్పాటుచేసి ఆవాహన చేసి భక్తుల మనోసంకల్పం శ్రీఘ్రగతిన నెరవేరాలని విశేష పూజలు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వరుస సెలవులు ముగియనుండటం, శ్రావణమాసం ఆఖరి మంగళవారం, స్వామివారి జన్మనక్షత్రంను పురస్కరించుకుని అధిక సంఖ్యలో ఆర్జిత సేవల టిక్కెట్లు విక్రయాలు జరిగాయి. సర్పదోష పూజల టిక్కెట్లు 192, రుద్రాభిషేకాలు 202, వారాభిషేకాలు 632, స్వామివారి శాంతి కల్యాణ మహోత్సవానికి 70 టిక్కెట్లు విక్రయాలు జరిగినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎం.శారదాకుమారి మంగళవారం తెలిపారు.

ఆనందం.. అంతలోనే ఆవిరి

నలుగురు పిల్లల్లో ముగ్గురి మృతి

తిరువూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మరపురాని కానుకగా ఒకే కాన్పులో నలుగురు కవల పిల్లలు పుట్టారనే ఆ దంపతుల ఆనందం కొన్ని గంటల వ్యవధిలోనే ఆవిరైంది. వివాహమైన నాలుగేళ్లకు పుట్టిన నలుగురు శిశువుల్లో ముగ్గురు పురిటివాసన పోకుండానే తనువు చాలించటంతో ఆ కుటుంబంలో విషాదం అలముకుంది. కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం కనుమూరుకు చెందిన వల్లిబోయిన భవానీకి ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరుకు చెందిన గంతాల రామకృష్ణతో వివాహమైంది. తొలి కాన్పు కావటంతో భవానీని ఇటీవల తల్లిదండ్రులు కనుమూరులోని పుట్టింటికి తీసుకువచ్చారు. మంగళవారం తెల్లవారుజామున పురిటినొప్పులు రావటంతో కుటుంబ సభ్యులు ఆమెను కాన్పు నిమిత్తం తిరువూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఉదయం 5 గంటల సమయంలో 20 నిమిషాల వ్యవధిలోనే భవానీ నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. సాధారణ కాన్పులో ఒక మగబిడ్డ, ముగ్గురు ఆడపిల్లలు పుట్టారు. నెలలు నిండకుండానే జన్మించటంతో బలహీనంగా ఉన్న పిల్లలకు ఉన్నత వైద్యం అందించాలని డాక్టర్ల సూచన మేరకు పిల్లలను విజయవాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పటంతో అక్కడి నుంచి వరంగల్ తరలిస్తుండగా మార్గంమధ్యలో ముగ్గురు ఆడపిల్లలు కన్నుమూసినట్లు మేనమామ వి.గోపి తెలిపారు. మగబిడ్డను తిరిగి తిరువూరులోని ఓ పిల్లల వైద్యశాలలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మగబిడ్డ పరిస్థితి కొంత ఆందోళనకరంగానే ఉందని వైద్యులు తెలిపారు. మృతిచెందిన ముగ్గురు పిల్లలను అంత్యక్రియలు చేయటానికి మామునూరు తరలించారు.

బుద్ధప్రాజెక్టు నిర్మాణానికి రూ.1.50 కోట్లు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాలలో బుద్ధుని మహాపరినిర్వాణం ప్రాజెక్టు నిర్మాణానికి పర్యాటక శాఖ రూ.1.50కోట్లు మంజూరు చేసిందని ఆ శాఖ రాష్ట్ర కార్యనిర్వాహక సంచాలకుడు రేగుళ్ల మల్లికార్జునరావు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మానం కోసం మంగళవారం సాయంత్రం ఘంటసాలలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, గొర్రెపాటి రంగనాథబాబుతో కలిసి ఆయన స్థలాన్ని పరిశీలించారు. ఈప్రాజెక్టు నిర్మాణానికి రంగనాథబాబు రూ.2.50ఎకరాల స్థలాన్ని కేటాయిస్తానని చెప్పారు. రెండు అంతస్తుల భవనిర్మాణానికి త్వరలో భూమి పూజ చేస్తామన్నారు. మొదటి అంతస్తులో బౌద్ధప్రార్థనా మందిరం, రెండో అంతస్తులో గ్రంథాలయం, బుద్ధ మహాపరినిర్వాణం భంగిమలో 100 అడుగుల బుద్ధుని భారీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పారు. చల్లపల్లి ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, గొర్రెపాటి విద్యాట్రస్ట్ బృందం చంద్రశేఖర్‌రావు, లీలాకృష్ణయ్య, రామకృష్ణ ,విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మీ సహకారం మరవలేనిది

ఉత్తమ పౌర పురస్కారాలు అందించిన సీపీ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా విజయవాడ పోలీస్ కమిషరేట్‌లో విజయవాడ పోలీసులకు వివిధ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు అందించిన సాధారణ పౌరులకు, న్యాయవాదులకు ఉత్తమ పౌర పురస్కారాలు అందించారు. వీరితో తన తండ్రి అవయవాలను దానం చేసిన ఐ.జాహ్నవి, కుమారుడి అవయవాలను దానం చేసిన చావలి శ్రీనివాసచక్రవర్తిలకు ఉత్తమ పౌర పురస్కారాలు అందించారు. కాల్‌మనీ కేసులు, న్యాయపరమైన సేవలు అందించిన పలువురు న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏపీపీలకు కూడా ఉత్తమ పౌర పురస్కారాలు ఇచ్చారు. వీరితో పాటు చైల్డ్‌లైన్, ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్, 1098 బృందం తదితర స్వచ్ఛందసంస్థల ప్రతినిధులకు కూడా పురస్కారాలను అందించారు.



జాతీయపతాకాన్ని ఎగరవేసిన మేయర్ కోనేరు శ్రీధర్, కమిషనర్ నివాస్

స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగం చేసుకుందాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకుంటూ నగరాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేసేందుకు పాలకులకు ఉద్యోగులు సహకరించాలని మేయర్ కోనేరు శ్రీధర్ పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. మేయర్ కోనేరు శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ జె.నివాస్, ఉపమేయర్ గోగుల రమణారావులు కార్పొరేటర్లతో కలిసి శాంతి కపోతాలను ఎగురవేశారు. విద్యార్థుల నుంచి వారు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరినీ అలరించాయి.

ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ప్రతిభ చూపుతున్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్, కార్పొరేటర్లతో కలిసి స్వాంతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభ పురస్కారాలు అందించారు. అన్ని విభాగాలతోపాటు సర్కిళ్ల పరిధిలోని మొత్తం 175 మందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ.10.65 కోట్లను బ్యాంకు లింకేజి రుణాలుగా అందించారు. నిరుద్యోగ యువతకు తగిన శిక్షణ ఇవ్వడంతోపాటు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సంస్థల ప్రతినిధులకు కూడా ప్రశంసా పత్రాలను అందించారు.



పటమటలోని నిర్మలా కాన్వెంట్ పక్కనున్న సెయింట్ పాల్ కథెడ్రల్ ప్రాంగణంలో బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. – పటమట (విజయవాడ), న్యూస్‌టుడే

కార్పొరేషన్లో కారుణ్య నియామకాలు

విజయవాడనగరపాలక సంస్థ,న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద నగరపాలక సంస్థ అధికారులు ఒకేసారి 30 మందికి ఉద్యోగావకాశం కల్పించారు. స్వాంతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం వారికి నియామకపు పత్రాలను అందించారు. పీచ్ వర్కర్లు, ఇతర కేడర్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబాల్లో అర్హులకు ఆయా ఆఫీసు సబార్డినేట్లు, వాచ్‌మెన్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, ఇతర ఉద్యోగాలు కల్పించారు. ఆయా నియామకాలు ఇప్పటికే జరగాల్సి ఉన్నా, చాలాకాలంగా నిలిచిపోయాయి. కమిషనర్ జె.నివాస్ ప్రస్తుతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి, తగిన చర్యలు తీసుకోవడంతో వారికి ఒకేసారి కారుణ్య నియామకాలు కల్పించేందుకు అవకాశం దక్కింది.

ప్రతిభ



ముఖ్యమైన తేదీలు

- ★ యూపీఎస్సీలోని వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *31* ఆగస్టు
- ★ ఇంటెలిజెన్స్ బ్యూరోలోని ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి: *2* సెప్టెంబరు
- ★ నిట్ రూర్కెలాలోని ఉద్యోగాలకు చివరి తేదీ: *11* సెప్టెంబరు
- ★ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో నాన్‌టీచింగ్ పోస్టులకు: 18 సెప్టెంబరు

3562 ప్రొబేషనరీ ఆఫీసర్లు

ఉద్యోగాలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ప్రొబేషనరీ ఆఫీసర్లు/ మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ మొత్తం ఖాళీలు: 3562
- ★ అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాలు, ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు మూడు సంవత్సరాలు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు పది సంవత్సరాలు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష (ప్రిలిమ్స్, మెయిన్), ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:**
- ★ **ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** ఇంగ్లిష్ లాంగ్వేజ్ (30 ప్రశ్నలు, 30 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (35 ప్రశ్నలు, 35 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ (35 ప్రశ్నలు, 35 మార్కులు) నుంచి మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు: 100. కాల వ్యవధి: 1 గంట.
- ★ **మెయిన్ ఎగ్జామినేషన్:** రీజనింగ్ అండ్ కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (45 ప్రశ్నలు, 60 మార్కులు, 60 నిమిషాలు), జనరల్/ ఎకానమీ/ బ్యాంకింగ్ అవేర్‌నెస్ (40 ప్రశ్నలు, 40 మార్కులు, 35 నిమిషాలు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (35 ప్రశ్నలు, 40 మార్కులు, 40 నిమిషాలు), డేటా అనాలిసిస్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ (35 ప్రశ్నలు, 60 మార్కులు, 45 నిమిషాలు) నుంచి మొత్తం 155 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. కాల వ్యవధి: 3 గంటలు. ఇవి కాక ఇంగ్లిష్ లాంగ్వేజ్ (లెటర్ రైటింగ్ అండ్ ఎస్సే) నుంచి 25 మార్కులకు రెండు ప్రశ్నలు ఇస్తారు. దీనికి 30 నిమిషాల వ్యవధి ఉంటుంది.
- ★ ప్రిలిమ్స్, మెయిన్స్ రెండింటిలో నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.
- ★ దరఖాస్తు రుసుము: ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.100, ఇతరులు రూ.600 దరఖాస్తు రుసుమును ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది.
- ★ ప్రిలిమినరీ పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
- ★ మెయిన్ ఎగ్జామినేషన్: 26 నవంబరు
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు (ప్రిలిమ్స్): చీరాల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, పుత్తూరు, రాజమండ్రి, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- ★ మెయిన్స్: గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

★ చివరి తేదీ: ***5 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **www.ibps.in**

నిట్, రూర్కెలాలో 203 ఖాళీలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రూర్కెలా ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, సైన్స్, హ్యూమానిటీస్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✻ మొత్తం ఖాళీలు: 203 (అన్‌రిజర్వ్‌డ్ - 55, ఎస్సీ - 40, ఎస్టీ - 26, ఓబీసీ - 82)
- ✻ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్
- ✻ ఖాళీ ఉన్న విభాగాలు/ స్పెషలైజేషన్స్/ అకడమిక్ గ్రూప్‌లు: బయోటెక్నాలజీ అండ్ మెడికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్, సెరామిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమిస్ట్రీ, ఎర్త్ అండ్ అట్మాస్ఫియరిక్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఇండస్ట్రియల్ డిజైన్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఫిజిక్స్ అండ్ ఆస్ట్రానమీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్.

అర్హతలు: ఇంజినీరింగ్ విభాగంలో పోస్టులకు ప్రథమ శ్రేణి మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.

- ★ ఇండస్ట్రియల్ డిజైన్‌కి 60 శాతం మార్కులతో బీటెక్/ బీడీఈఎస్‌తోపాటు సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ అవసరం.
- ★ ఆర్కిటెక్చర్ విభాగానికి ప్రథమ శ్రేణిలో బీఆర్క్, ఎంఆర్క్/ పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ సైన్స్/ హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగాలకు సంబంధిత విభాగంలో ప్రథమ శ్రేణి మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ★ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ పోస్టులకు మేనేజ్‌మెంట్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏ/ పీడీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ అవసరం.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

చివరి తేదీ: *11 సెప్టెంబరు*

వెబ్‌సైట్: **nitrkl.ac.in**

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ మొత్తం ఖాళీలు: 15.
- ★ డాక్యుమెంటేషన్ కమ్ టెక్నికల్ అసిస్టెంట్/ లైబ్రేరియన్ - 1.
- ★ సీనియర్ అసిస్టెంట్ - 2 (ఏదైనా డిగ్రీతోపాటు సంబంధిత విభాగంలో అనుభవం అవసరం).
- ★ జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ - 1.
- ★ స్టెనోగ్రాఫర్ - 4 (ఏదైనా డిగ్రీతోపాటు లోయర్ స్టెనోగ్రఫీ, టైప్ రైటింగ్‌లో సర్టిఫికెట్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం).
- ★ ల్యాబొరేటరీ అటెండెంట్ - 1.
- ★ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 2. (లైబ్రరీ సైన్స్/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన అర్హతతోపాటు అనుభవం ఉండాలి. కంప్యూటర్ అప్లికేషన్‌లో డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ★ జూనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ - 1.
- ★ లైబ్రరీ అటెండెంట్ - 2 (ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన అర్హతతోపాటు సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ అవసరం).
- ★ మెస్ సూపర్‌వైజర్ - 1.
- ★ దరఖాస్తు: 18 ఆగస్టు నుంచి 18 సెప్టెంబరు వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ★ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: ***29 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **uohyd.ac.in**

ఇంటెలిజెన్స్ బ్యూరోలో 1300 ఖాళీలు



కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇంటెలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ 2017 కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ **పోస్టు పేరు:** అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్/ ఎగ్జిక్యూటివ్
- ★ **ఖాళీలు:** 1300 (అన్ రిజర్వ్‌డ్ - 951, ఓబీసీ - 184, ఎస్సీ - 109, ఎస్టీ - 56).
- ★ **అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే మంచిది.
- ★ **వయసు:** 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసున్నవారు అర్హులు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ★ **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- ★ **పరీక్ష విధానం:** టైర్ - 1, టైర్ - 2 అనే రెండు రాత పరీక్షలు నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 1:** ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ ఎనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు. వ్యవధి: 60 నిమిషాలు. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. టైర్ - 1లో అర్హత సాధించిన అభ్యర్థులకు టైర్ - 2 పరీక్ష నిర్వహిస్తారు.
- ★ **టైర్ – 2:** డిస్క్రిప్టివ్ తరహాలో ఉంటుంది. ఎంపిక చేసిన అంశంపై ఎస్సే రాయాల్సి ఉంటుంది (దీనికి కేటాయించిన మార్కులు 30). మరో ప్రశ్నగా 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రెహెన్షన్ అండ్ ప్రిసైజ్ రైటింగ్ ఉంటుంది. మొత్తం వ్యవధి - 60 నిమిషాలు.
- ★ టైర్ - 2లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్ష కేంద్రాలు: విజయవాడ, హైదరాబాద్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: ***2 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.mha.nic.in**

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆన్‌లైన్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ద్వారా కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ అసిస్టెంట్ డైరెక్టర్ (కెమిస్ట్రీ) - 1.
- ★ అసిస్టెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ - 1, మెకానికల్ - 2).
- ★ స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ - 8, అబ్‌స్ట్రెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 13, ఆప్తల్మాలజీ - 3, ఆర్థోపెడిక్స్ - 1, పీడియాట్రిక్ కార్డియాలజీ - 2, రేడియో థెరపీ - 10).
- ★ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ - 6.
- ★ డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ - 5.
- ★ లెక్చరర్ (మెకానికల్ - 1, ఎలక్ట్రికల్ - 1).
- ★ అర్హతలు, వయసు మొదలైన వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

★ చివరి తేదీ: ***31 ఆగస్టు***

★ వెబ్‌సైట్: **www.upsconline.nic.in**

ఎగ్జిక్యూటివ్‌లు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ కింది ఎగ్జిక్యూటివ్ పోస్టులను భర్తీ చేయనుంది.

- ★ హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ - 20
- ★ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ - 5
- ★ అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ - 2
- ★ ఎంపిక: యూజీసీ - నెట్ నవంబరు 2017లో సాధించిన స్కోరు ఆధారంగా.
- ★ అర్హతలు, వయసు మొదలైన పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.

★ వెబ్‌సైట్: **www.ongcindia.com**

ప్రవేశాలు

యూజీసీ నెట్ - 2017

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్/ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ అర్హత కోసం నిర్వహించే యూజీసీ - నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నవంబరు 2017)కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ★ అర్హత: హ్యూమానిటీస్/ సోషల్ సైన్స్/ మేనేజ్‌మెంట్/ సైన్స్/ ఆర్ట్స్ విభాగాల్లో 55 శాతం మార్కులతో పీజీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ★ వయసు: అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితి లేదు. జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 1 నవంబరు 2017 నాటికి 28 సంవత్సరాలకు మించకూడదు.
- ★ పరీక్ష ఫీజు: జనరల్ అభ్యర్థులు రూ.1000, ఓబీసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు రూ.250 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.
- ★ పరీక్ష విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం మూడు పేపర్లు ఉంటాయి.
- ★ పేపర్ - 1: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు.
- ★ పేపర్ - 2: 50 ప్రశ్నలు, 100 మార్కులు, సమయం 1 గంట 15 నిమిషాలు
- ★ పేపర్ - 3: మొత్తం మార్కులు 150. 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 2.30 గంటలు.
- ★ తెలుగు రాష్ట్రాలకు పరీక్షా కేంద్రాలు: గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ★ పరీక్ష తేదీ: 5 నవంబరు

★ చివరి తేదీ: ***11 సెప్టెంబరు***

వెబ్‌సైట్: **cbsenet.nic.in**

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) - 21.
- ★ అర్హత: మెట్రిక్యులేషన్/ తత్సమాన ఉత్తీర్ణతతోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా అవసరం.
- ★ వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. ★ చివరి తేదీ: ***22 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.itbpolice.nic.in**

Mail your feedback to
pratibhadesk@eenadu.net